# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 29 | గురువారం 30-01-2025 | పేజీలు : 12 | వెల-6


## నూతన డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా

విజిలెన్స్ డీజీగా ఉన్న ఆయనకు

పూర్తి అదనపు బాధ్యతలు అప్పగింత

రేపు ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ

ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆయన్ను

పునర్నియమిస్తూ విడిగా ఆదేశాలు'

-మిగతా 2లో

అమరావతి, ప్రతినిధి పల్లె వెలుగు



రాష్ట్ర నూతన డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా నియమితులయ్యారు. విజిలెన్స్-ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా ఉన్న ఆయనకు ప్రభుత్వం డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమలరావు శుక్రవారం (31న) పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ఆయన స్థానంలో గుప్తాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీజీపీగా రిటైరవుతున్న తిరుమలరావు ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)గా కొనసాగనున్నారు. తొలి ఉత్తర్వుల్లో ఆర్టీసీ ఎండీగానూ ఆయన్ను రిలీవ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మళ్లీ ఆ పోస్టులో ఏడాది పాటు నియమిస్తూ సీఎస్ వేరుగా ఆదేశాలిచ్చారు. వాస్తవానికి ఆర్టీసీ ఎండీగా ఉన్న తిరుమలరావు కూడా డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలే నిర్వహిస్తున్నారు.



# నేటి నుంచి వాట్సాప్ పరిపాలన

దేశంలోనే తొలిగా

రాష్ట్రంలోనే అమలు

దీని కోసం అధికారికంగా

నంబర్ ఏర్పాటు

దానిని ధ్రువీకరించేలా వెరిఫైడ్ ట్యాగ్

తొలిదశలో అందుబాటులోకి

161 సేవలు

భవిష్యత్‌లో మరిన్ని ప్రభుత్వ

సేవలకు విస్తరణ

వాట్సాప్ ద్వారా పలు

రకాల సర్టిఫికెట్లు జారీ

ప్రభుత్వ సమాచారం కూడా చేరవేత

ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం

చంద్రబాబు వెల్లడి

అమరావతి, ప్రతినిధి పల్లె వెలుగు

ఉదయం లేచిన వెంటనే ఫోన్ చూడనిదే మనకు రోజు మొదలవ్వదు. వాట్సాపలో ఎన్ని మెసేజ్‌లున్నాయో చూస్తాం. స్టేటస్ ఏం పెట్టాలో అని ఆలోచిస్తాం. స్మార్ట్‌ఫోన్ వినియోగించే వారందరి దైనందిన జీవితంలో వాట్సాప్ కూడా ఓ భాగమైపోయింది. అలాంటి మాధ్యమాన్ని వినియోగించుకుంటూ ప్రజలకు సులువుగా, సౌకర్యవంతంగా సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం వినూత్న ఆలోచన చేసింది. పాలనలో సరికొత్త ఆవిష్కారానికి శ్రీకారం చుడుతూ వాట్సాప్ పాలనను గురువారం నుంచి అందుబాటులోకి తెస్తోంది. దీని ద్వారా తొలి దశలో 161 ప్రభుత్వ సేవలు అందించనున్నారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్‌కుమార్ తదితరులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ పాలనను అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు.

-మిగతా 2లో



కుంభమేళాలో తొక్కిసలాట

20 మంది మృతి | 47 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్

వందలాది మందికి గాయాలు

మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు

త్రివేణి సంగమానికి వెళ్తుండగా ఘటన

కొనసాగుతున్న సహాయక చర్యలు

V6 ప్రయాగ్‌రాజ్

02

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు:

రిపబ్లిక్ డే వేడుకల్లో ఏపీ శకటానికి 3వ స్థానం

హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏటికొప్పాక బొమ్మలకు ప్రాచుర్యం కల్పించేందుకు

చర్యలు చేపట్టినట్టు వెల్లడి 2లో




ప్రధాన రహదారుల టెండర్లలో గోల్‌మాల్ జరిగిందంటూ తప్పుడు ఆరోపణలు

వాస్తవాలు దాచిపెట్టి పిచ్చి రాతలు




జాతీయ రహదారులతో పోలిక పెట్టి అంచనాలు పెంచేశారంటూ అబద్ధాలు

రాజధాని రోడ్ల పునరుద్ధరణ పనులతో అనేక కాంపోనెంట్లను కలిపి టెండర్లు

వాటిలో వరద నీటి మళ్లింపు కాలువలు, నీటి సరఫరా, సీవరేజ్, యుటిలిటీ డక్ట్స్

సైకిల్ ట్రాక్, నడకదారులు, ప్లాంటేషన్, రీయూజ్ వాటర్ లైన్స్, స్ట్రీట్ ఫర్నిచర్ సైతం

వీటన్నిటికీ గంపగుత్తగా టెండర్లు పిలిస్తే.. అన్నీ దాచి రోడ్లకే పెంచారంటూ అసత్యాలు

ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణాలను అడ్డుకోవడమే అసలు ఉద్దేశం!

గతంలో జగన్ విపక్షంలో ఉన్నప్పుడూ వరల్డ్ బ్యాంకుకు తప్పుడు లేఖలు

2లో

## తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎమ్మెల్సీ

# ఎన్నికల నగారా..

ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

ఫిబ్రవరి 27న పోలింగ్

మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు

తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు




ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, క ృష్ణా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

## అసర్ నివేదికతో విద్యావ్యవస్థలో విధ్వంసం బయటపడింది: మంత్రి నారా లోకేశ్

దేశంలోని విద్యా ప్రమాణాలపై

అసర్ నివేదిక

2022-24 మధ్య ఏపీలో విద్యా

ప్రమాణాలు దిగజారాయన్న అసర్

జగన్ పై మంత్రి నారా లోకేశ్

విమర్శనాస్త్రాలు



# నేటి నుంచి 'వాట్సాప్ పరిపాలన'

దీనిని మానవ వనరులు, ఇనార్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం అధికారికంగా ప్రారంభిస్తారని తెలిపారు. వాట్సాప్ ద్వారా పౌరులకు సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సమాచారం కూడా చేరవేస్తామని సీఎం చెప్పారు. ఈ సేవల కోసం ప్రభుత్వం అధికారికంగా వాట్సాప్ నంబరును ప్రజలకు అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఆ నంబరుకు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) కూడా ఉంటుందన్నారు. ఈ నంబరు వన్‌స్టాప సెంటర్‌లా పనిచేస్తుందని అన్నారు. తొలి దశలో 161 సేవలు అందుబాటులోనికి వస్తాయని, క్రమేపీ ఈ సేవలు పెరుగుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో ప్రభుత్వ సేవలు విస్తరిస్తూ.. పాలనలో మరింత సౌలభ్యాన్ని తీసుకువస్తామని చంద్రబాబు చెప్పారు.

**మెటాతో ఒప్పందం**

కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా వినతిపత్రాలు పట్టుకు తిరిగినా ఫలితం ఉండటంలేదంటూ ప్రజల్లో అసహనం పెరుగుతోంది. ముఖ్యంగా రెవెన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సర్వీసులలో ఎదురయ్యే ఇబ్బందులతో ప్రజలు విసుగెత్తిపోతున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నా వాటిని మెజారిటీ ప్రజలు నేరుగా వినియోగించుకోలేక పోతున్నారు. గతంలో ఆర్టీజీఎస్ సర్వేలో ప్రభుత్వ శాఖల సేవలపై ప్రజల్లో ఉన్న అసంత ృప్తి వెల్లడైంది. ఇది గుర్తించిన ప్రభుత్వం నేరుగా ప్రజల ఫోన్ ద్వారానే సమస్యలు పరిష్కరించుకునే మార్గాన్ని గుర్తించింది. వాట్సాప్ ద్వారా సేవలు అందించాలని నిర?యించింది. దీని కోసం గతేడాది అక్టోబరు 22న వాట్సాప్ మాత ృసంస్థ 'మెటా'తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందాన్ని కుదుర్చుకోవడంలో మంత్రి లోకేశ్ కీలకపాత్రను పోషించారు. ప్రజల నుంచి వచ్చే వినతులను వెంటనే సంబంధిత కార్యాలయాల అధిపతులకు వాట్సాప్ చేరుస్తుంది. దాని స్టేటస్ ఏమిటో కూడా అర్జీదారులకు తెలియజేస్తుంది. దీనివల్ల రోజుల కొద్దీ ఫైళ్లు బూజుపట్టే పరిస్థితి లేకుండా వెనువెంటనే సమస్యలు పరిష్కారమవుతాయి. వాట్సాప్ ద్వారా సేవలందిస్తే పాలనపై చాలా వరకు సంత ృప్తి వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ప్రభుత్వ పథకాల అమలుపైనా..**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపైనా ప్రజలు వాట్సాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇవ్వవచ్చు. అర్హులైనవారికి పథకాలు అందకపోయినా ఫిర్యాదులు చేయవచ్చు. పథకాల లబ్ధి సమాచారం మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. ప్రాంతాల వారీగా జరుగుతున్న అభివ ృద్ధి సంక్షేమ పథకాల సమాచారాన్ని పౌరులకు ఎప్పటికప్పుడు వాట్సాప్ ద్వారా పంపుతారు. అలాగే ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లను కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నారు.

**టూరిజం, విద్యుత్ బిల్లులు, పన్నుల చెల్లింపు కూడా** రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సాప్ ద్వారా తెలుసుకుని అక్కడి టికెట్లు, వసతి సహా అన్ని సౌకర్యాలూ బుక్ చేసుకోవచ్చు. ఇక విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులను అధికారిక వాట్సాప్ నంబర్ ద్వారా చెల్లించవచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందవచ్చు. దేవాలయాల్లో దర్శనాల కోసం స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చు. విరాళాలు పంపవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చు. ఇలా తొలి దశలో 161 సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇక భూ రికార్డులు, ధ్రువీకరణ పత్రాల సమస్యలపై అధికారిక వాట్సాప్ నంబరు ద్వారా ఫిర్యాదు చేస్తే సత్వర పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. మునిసిపల్ శాఖకు సంబంధించి ఆస్తిపన్ను చెల్లింపులు, ట్రేడ్ లైసెన్సులు వంటివి ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉన్నాయి. వాటిలోనూ ఎదురవుతున్న సాంకేతిక సమస్యలకు వాట్సాప్ పాలన పరిష్కారాన్ని చూపుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

**సమాచారం సులువుగా ప్రజలకు**

ముఖ్యమైన సమాచారాన్ని వాట్సాప్ ద్వారా ప్రభుత్వం ప్రజలకు చేరవేస్తుంది. వాతావరణ పరిస్థితులు, భారీ వర్షాలు, వరదలు, పిడుగులు పడే అవకాశం, అధిక ఎండవేడి వంటి వాటి సమాచారాన్ని వాట్సాప్ సందేశాల ద్వారా ప్రజలకు వేగంగా చేరుస్తుంది. విద్యాసంస్థలు ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు వీలుగా వాట్సాప్ సందేశాలను పంపుతుంది. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటే కూడా ఆ ప్రాంత వినియోగదారులకు సమాచారం చేరవేస్తారు. ఏదైనా ప్రాంతంలో అంటు వ్యాధులు ప్రబలుతుంటే ఆ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తారు. అలాగే ఆ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తపై సూచనలు కూడా పంపుతారు.

**వినతుల స్వీకరణ కూడా..**

ప్రజల నుంచి వాట్సాప్‌ద్వారా ప్రభుత్వం వినతులు స్వీకరిస్తుంది. అధికారికంగా ప్రకటించిన వాట్సాప్ నంబరుకు మెసేజ్ చేస్తే.. వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, చిరునామా, ఫోన్ నంబరు ఎంటర్ చేసి వినతి ఏమిటో మెసేజ్ చేస్తే దానిని గుర్తిస్తూ ఒక రిఫరెన్సు నంబరు వస్తుంది. దాని ఆధారంగా ఆ వినతి ఎంత వరకూ పరిశీలన పూర్తయిందో.. ఎవరి పరిశీలనలో ఉందో.. ఎప్పుడు పరిష్కారమవుతుందో మెసేజ్ వస్తుంది. సమస్య పరిష్కారమఅయ్యాక కూడా దరఖాస్తుదారుకు ఆ సమాచారం చేరుతుంది. మురుగు కాలువలు, పారిశుద్ధ్యం, రోడ్ల గుంతలు, వీధి దీపాలు, వాతావరణ కాలుష్యం తదితర అంశాలపై వాట్సాపలో ఫిర్యాదులు చేయవచ్చు.

## అసర్ నివేదికతో విద్యావ్యవస్థలో విధ్వంసం బయటపడింది: మంత్రి నారా లోకేశ్

దేశంలోని విద్యా ప్రమాణాలపై యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (%ూూజు=%-అసర్) వెలువడడం తెలిసిందే. 2022-24 మధ్య కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయని అసర్ స్పష్టం చేసింది. దీనిపై ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. జాతీయ సర్వే సంస్థ అసర్ నివేదికతో జగన్ రెడ్డి గారి పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో జరిగిన విధ్వంసం బయటపడిందని తెలిపారు. ఆయన ప్రచారానికి మేనమామ, వాస్తవానికి కంసమామ అని మరోసారి రుజువైందని ఎద్దేవా చేశారు. పబ్లిసిటీ కోసం వందల కోట్లు ఖర్చు చేశారే తప్ప విద్యా ప్రమాణాలు పెంచే కనీస చర్యలు తీసుకోలేదని తేటతెల్లం అయ్యిందని లోకేశ్ విమర్శించారు. "2018లో నాటి టీడీపీ హయాంలో మెరుగ్గా ఉన్న ప్రభుత్వ విద్యా ప్రమాణాలు వైసీపీ పాలనలో ఎలా దిగజారాయో అసర్ నివేదికలో స్పష్టంగా వెల్లడించింది. అడ్డగోలు జీవోలు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అక్షరాలు, అంకెలు గుర్తుపట్టలేని స్థితిలో విద్యార్థులు, తగ్గిన హాజరు శాతం, తాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం... ఇలా అనేక అంశాలు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతున్నాయి. ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో దాదాపు సగం మంది రెండో తరగతి పుస్తకాలు సరిగా చదవలేని పరిస్థితి నెలకొంది. విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు గత ఏడు నెలలుగా అనేక చర్యలు తీసుకున్నాను. నిరంతరం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలు తెలుసుకుంటూ అనేక మార్పులకు నాంది పలికాను. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు అని పక్కా లెక్కలు తీయడం దగ్గర మొదలుపెట్టి... మారుతున్న కాలానికి తగ్గట్టుగా పాఠ్యప్రణాళిక సిద్ధం చేయడం, విలువలతో కూడిన విద్య, విద్యార్థులను క్రీడలతో సహా ఇతర రంగాల్లో ప్రోత్సహించే గైడెన్స్ ఇవ్వడం, కనీస మౌలికవసతులు కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం వరకూ అనేక అంశాలపై ద ృష్టి పెట్టి పనిచేస్తున్నాం.

త్వరలోనే ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందించి ప్రజలు, విద్యావేత్తల అభిప్రాయాలు తెలుసుకోబోతున్నాం" అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

## ఏపీలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి సర్కార్ విధివిధానాలు ఖరారు చేసింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం (%ూఎష్ట్రవఎవ%) 2025 పేరిట ఆక్రమించుకున్న భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి నిబంధనలు జారీ చేసింది. ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వులన్నింటిని పక్కన పెడుతూ జీవో నెంబర్ 30ని జారీ చేసింది.

**150 గజాల వరకూ ఉచితం...** 2019 అక్టోబర్ 15 తేదీని కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, ఇతర జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఖాళీ స్థలాలు, వాటిలో తాత్కాలిక ఇళ్లు కట్టుకున్నా క్రమబద్ధీకరణకు అనర్హులని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. 150 గజాల వరకూ ఉచితంగానే క్రమబద్ధీకరణ చేయనున్నట్టు వెల్లడించింది. 301 గజాల కంటే ఎక్కువ భూమి ఆక్రమణలో ఉంటే సాధారణ రిజిస్ట్రేషన్ విలువతోనే క్రమబద్ధీకరణ చేసేందుకు అవకాశం కల్పిస్తూ.. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు (బీపీఎల్) ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇళ్లు, గుడిసెలు వేసుకొని ఉంటే అందులో 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. పేదలు కాని వారు ఉన్నా 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. దీనికోసం ఈ ఏడాది డి సెంబరు 31 వరకు గ్రామ,వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలి. వీటిపై గ్రామ వీఆర్‌వో, వార్డు అధికారులు విచారణ జరిపి ఆయా ప్రాంతాలను బట్టి తహసిల్దార్, ఆర్‌డీవో, మున్సిపల్ కమిషనర్లకు నివేదికలు ఇస్తారు. వాటిని సబ్ డివిజనల్ కమిటీలో చర్చించి ఆమోదిస్తారు. ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపికపై ఆదేశాలు ఇస్తారు. వాటి ఆధారంగా తహసిల్దార్ కన్వేయెన్స్ డీడ్‌ల రూపంలో క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇస్తారు. రెండేళ్ల తర్వాత లబ్ధిదారులకు ఆ భూములపై శాశ్వత హక్కులు ఇస్తారు. ఇదిలాఉండగా, గతంలో జగన్ సర్కారు వద్ద దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవారు,అసలు దరఖాస్తు చేసుకోనివారు కూడా ఇప్పుడు తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చునని రె వెన్యూశాఖ మార్గదర్శకాల్లో పేర్కొంది.




**వాయిదాల్లో ఫీజుల చెల్లింపు** ఇంటిస్థలాల క్రమబద్ధీకరణకు ఎంపికై న వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను రెండు వాయిదాల్లో చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. సీఎఫ్‌ఎమ్‌ఎస్‌లో ఫీజులు చెల్లింపు ఉంటుందని రెవెన్యూశాఖ తెలిపింది. భూముల బేసిక్ విలువను జిల్లా కలెక్టర్ ఖరారు చేస్తారని పేర్కొంది.

## నూతన డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా

ఇప్పుడు గుప్తాకు కూడా అలాగే అదనపు బాధ్యతగాఅప్పగించారు. కొత్త డీజీపీగా ఎంపికైన ఆయన 1992 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. జమ్మూకశ్మీరుకు చెందిన ఆయన.. న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. 1993 డిసెంబరులో ఖమ్మం ఏఎస్పీగా తొలుత విధుల్లో చేరారు. తర్వాత మెదక్, పెద్దపల్లి ఏఎస్పీగా పనిచేశారు. కరీంనగర్, నల్లగొండ జిల్లాల అదపు ఎస్పీగా.. అనంతరం క ృష్ణా?, నల్లగొండ జిల్లాల ఎస్పీగా విధులు నిర్వహించారు. సమర్థ అధికారిగా పేరుతెచ్చుకున్న ఆయన.. గుంటూరు రేంజ్ ఐజీ, శాంతిభద్రతల ఐజీగానూ పనిచేశారు. అయితే జగన్ హయాంలో ఆయన్ను అప్రధాన పోస్టులకు పరిమితం చేశారు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో నాటి డీజీపీ కేవీ రాజేంద్రనాథరెడ్డిని కేంద్ర ఎన్నికల కమిషన్ తొలగించి.. ఆయన స్థానంలో గుప్తాను డీజీపీగా నియమించింది. చంద్రబాబు సారథ్యంలో టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయన్ను విజిలెన్స్ డీజీగా బదిలీచేసింది. గుప్తా ఆగస్టు 31న ఆయన పదవీవిరమణ చేయాల్సి ఉంది.

## అమరావతిపై అదే ద్వేషం

ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణాలతో రాజధానిలో ప్రధాన రోడ్ల నిర్మాణ పనులకు, అంతర్గతంగా ఉన్న అనేక కాంపోనెంట్లకు కలిపి రాజధాని ప్రాంత అభివ ృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ), అమరావతి అభివ ృద్ధి కార్పొరేషన్ (ఏడీసీ)లు టెండర్లు పిలిచాయి. వీటిలో గోల్‌మాల్ జరిగిందంటూ జగన్ పత్రిక తాజాగా అసత్య కథనం ప్రచురించింది. రాజధానిలో పిలిచిన 11 రోడ్ల టెండర్ల ప్రక్రియ నుంచి క్షేత్రస్థాయిలో పనులు జరిగే వరకు అన్నీ ప్రపంచబ్యాంకు, ఏడీబీ కనుసన్నల్లో వాటి పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. జగన్ పత్రిక ప్రచురించిన కథనం ప్రకారం.. ప్రపంచబ్యాంకు, ఏడీబీలు కూడా రాజధాని అభివ ృద్ధి సంస్థల అధికారులతో కుమ్మక్కయితేనే గోల్‌మాల్ సాధ్యమవుతుంది. అయితే అప్పులు ఇచ్చే ప్రపంచ స్థాయి సంస్థలు వాటి ద్వారా ప్రయోజనాలు జరగాలని కోరుకుంటాయి. అంతేతప్ప వాటి పేరుతో దోచుకు తినమని ప్రోత్సహించవు. అయినా జగన్ రోతపత్రిక విషపు కథనం ప్రచురించింది. రాజధాని పునర్నిర్మాణ పనుల కోసం అధికారులు శరవేగంతో దాదాపు రూ.41 వేల కోట్ల మేర రుణ సంస్థల నుంచి అప్పులు తీసుకొచ్చారు. అయితే అంతే వేగంగా టెండర్లు పిలువలేక పోతున్నారు. దీనికి కారణం.. సీఆర్‌డీఏ, ఏడీసీలు రూపొందించే టెండర్ డాక్యుమెంట్లను ఆయా రుణ సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. చాలా కఠినమైన నిబంధనలను విధించాయి. దీంతో టెండర్లు పిలవడంలో జాప్యం జరుగుతోంది.

**జాతీయ హైవేలతో పోలికా?** ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం అమరావతిని ఏ విధంగా ?ధ్వంసం చేసిందో ప్రపంచమంతా చూసింది. శాశ్వత రాజధాని నిర్మాణ పనులు ఆపడంతో మొదలుపెట్టి క్రమంగా అన్ని పనులనూ నిలిపేసి రాజధానిని కకావికలం చేసింది. నిరుడు సార్వత్రిక ఎన్నికల్లో ఘోరపరాజయం చవిచూసినా జగన్ అండ్ కోలో మార్పురాలేదు. అమరావతి నిర్మాణాన్ని అడ్డుకోవడమే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగానే.. రాజధానిలోని ప్రధాన రోడ్ల పనులను జాతీయ రహదారులతో పోల్చి.. ఏదో గోల్‌మాల్ జరిగిపోయిందంటూ రోతపత్రిక బురదజల్లే ప్రయత్నం చేసింది. భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) చేపట్టే పనులకు కిలోమీటరుకు రూ.20-22 కోట్లు వ్యయమవుతుండగా.. ఏడీసీ అధికారులు కిలోమీటరుకు రూ.53.88 కోట్లు అంచనా వేశారని.. సగటున కిమీకు రూ.30 కోట్ల మేర అదనపు వ్యయం ప్రతిపాదించడం కమీషన్లు దండుకోవడానికేనని తన కథనంలో పేర్కొంది. జాతీయ రహదారులకు సంబంధించి చూస్తే కేవలం రోడ్డు పనులకే టెండర్లు పిలుస్తారు. సెంట్రల్ మీడియం పనులు ప్రత్యేకంగా ఉంటాయి. అమరావతిలో రోడ్లు గతంలోనే నిర్మించినప్పటికీ జగన్ ఏలుబడిలో తీవ్రంగా ధ్వంసమయ్యాయి. వాటికి అతుకుల మరమ్మతులు చేసే పరిస్థితి లేదు. దెబ్బతిన్న రోడ్లను పూర్తిగా తొలగించి మళ్లీ వేయాల్సిందే. వీటి పునర్నిర్మాణంతోపాటు అనేక కాంపోనెంట్ పనులతో కలిపి ఏడీసీ టెండర్లు పిలిచింది. ఆ కాంపోనెంట్లలో వరదనీటి మళ్లింపు కాల్వలు (స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్), నీటిసరఫరా, సీవరేజీ నెట్‌వర్క్‌లు, యుటిలిటీ డక్ట్స్, రీయూజ్ వాటర్ లైన్స్, నడకదారులు, సైకిల్ ట్రాక్, అవెన్యూ ప్లాంటేషన్, స్ట్రీట్ ఫర్నిచర్ వంటివి ఉన్నాయి. వీటన్నిటికీ గంపగుత్తగా టెండర్ నోటిఫికేషన్ ఇచ్చిన వాస్తవాన్ని దాచి జగన్ పత్రిక రోడ్ల పనులకే పెంచేశారంటూ వండివార్చింది. రోడ్డు పనులకే ఇంత మేర అంచనాలు పెంచారంటే.. పైన చెప్పుకొన్న కాంపోనెంట్ల పనులకు కూడా భారీగా అంచనాలు పెంచేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తంచేసింది. టెండర్లకు భారీగా అంచనాలు వేశారంటూ ఒక పట్టిక కూడా ఇచ్చింది. అందులో మిగిలిన పనుల అంచనా వ్యయం కాలమ్‌లో ఇటీవల ఏడీసీ పిలిచిన టెండర్ల విలువను కూడా కోట్ చేయడం గమనార్హం. రాజధానిలో రోడ్ల పునరుద్ధరణ పనుల్లో భూగర్భ విద్యుత్ కేబుల్స్, ఇంటర్నెట్ తదితర కేబుల్స్‌కు సంబంధించి దుతేద్యమైన ఆర్‌సీ డక్ట్స్ నిర్మించాల్సి ఉంటుంది. స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్, మంచినీటి పైపులైన్ల నెట్‌వర్క్, అండర్ గ్రౌండ్ డ్రెయిన్ల పనులు సాధారణమైనవి కావు. సెంట్రల్ మీడియంను అభివ ృద్ధి చేయడంతో పాటు కిలోమీటర్ల కొద్దీ సైకిల్ ట్రాక్స్ ఏర్పాటు వంటి పనులూ చిన్నవి కావు. ఇంటర్నెట్ కేబుల్స్ కోసం నిర్మించే డక్ట్స్‌ను భవిష్యత్‌లో ప్రైవేటు కేబుల్స్‌కు లీజ్‌కు ఇస్తే ఆదాయం కూడా వస్తుంది. అదీగాక ఐదేళ్ల నాటికీ, నేటికీ స్టాండర్డ్ షెడ్యూల్ రేట్స్ (ఎస్‌ఎసఆర్) బాగా పెరిగిపోయాయి. కనీసం 25 శాతం మేర పెరిగిపోయాయి. వీటన్నిటినీ దాచిపెట్టి అమరావతిపై జగన్ పత్రిక విషంకక్కే ప్రయత్నం చేసింది.

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు:




ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఏపీ ప్రభుత్వ శకటానికి 3వ స్థానం లభించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. 76వ రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించిన శకటాల ప్రదర్శనలో ఏపీ శకటం మూడవ స్థానం సాధించి పురస్కారానికి ఎంపిక కావడం ఆనందం కలిగించిందని తెలిపారు. ఈ సంవత్సరం ఏటికొప్పాక లక్క బొమ్మల శకటం ఎంపిక చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పంపించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏటికొప్పాక బొమ్మలకు ప్రాచుర్యం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టిందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ బొమ్మల తయారీకి అవసరమైన అంకుడు కర్ర చెట్ల పెంపకానికి ప్రోత్సాహం అందిస్తున్నామని, అతిథులకు ఇచ్చే జ్ఞాపికల్లో వీటిని చేర్చడం జరిగిందని తెలిపారు. ఏపీ శకటానికి 3వ స్థానం లభించిన సందర్భంగా... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పవన్ ట్వీట్ చేశారు.

# ఆయుధాల పనితీరు పై పరిజ్ఞానం పెంచుకోండి...



**కడప జిల్లా ఎస్పీ ఈ.జి. అశోక్ కుమార్ ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని, ఆయుధాల నైపుణ్యాలను పరీక్షించిన ... జిల్లా ఎస్పీ.**

కడప చీఫ్ బ్యూరో జనవరి 29:పల్లె వెలుగు పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కడప జిల్లా ఎస్పీఈ.జి అశోక్ కుమార్ ఐపియస్ తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కడప నగర శివార్లలోని ఫైరింగ్ రేంజ్ లో ఎ.ఆర్ పోలీసు సిబ్బందికి మొబిలైజేషన్లో భాగంగా ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ బుధవారం ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారు. ఏ.కె 47, మసాడా, గ్లాక్ పిస్టల్ ల ద్వారా జిల్లా ఎస్పీ గారు ఫైరింగ్ సాధన చేశారు. 'వజ్ర' వాహనం నుండి గ్యాస్ షెల్స్ ఫైరింగ్ చేసి పరిశీలించారు. ఆయుధ నైపుణ్యాలను పరీక్షించారు. ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు.

ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించారు.

అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి జిల్లా ఎస్పీ దిశా నిర్దేశ చేశారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు. శాంతి



భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ బి. రమణయ్య, ఎ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్.ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటాస్, ఆర్.ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేయండి.





**కమిషనర్ ఎన్.మౌర్య**

తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 29 పల్లె వెలుగు
తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీరు అందించే బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేసి ప్రజలకు సమ ృద్ధిగా నీరు అందించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలో 48, 49 వార్డులైన జీవకోన, రాజీవ్ గాంధీ కాలని, రాఘవేంద్ర కాలని, లెప్రసి కాలని, కూరపాటి లే ఔట్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు అన్నా అనిత, అన్నా సంధ్య, అనిల్ కుమార్, ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి తనిఖీలు చేశారు. పలు చోట్ల నీరు రావడం లేదని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని ప్రజలు కోరారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా బోర్లు, మోటార్లు మరమ్మత్తులు చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే మురుగు కాలువలు లేకుండా ఉన్న ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసేందుకు, మరమ్మత్తులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. శ్మశానం శు భ్రంగా ఉంచాలని, గేట్ ఏర్పాటు చేసి ఆకతాయిలు రాకుండా పటిష్ట ఏర్పాట్లు చేయిస్తామని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చేలా, బహిరంగ మూత్ర విసర్జన చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.



# ప్రగతిబాటలో పల్లెలు.

**'పల్లెపండుగ'లో నిర్మించిన రహదారుల ప్రారంభోత్సవాలు.**

**గుంటుపల్లిలో రూ.1.65 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**



ఎన్టీఆర్ జిల్లా/ఇబ్రహీంపట్నం, చీఫ్ బ్యూరో జనవరి 29పల్లె వెలుగు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో పల్లెలు ప్రగతిబాట పడుతున్నాయి. మైలవరం నియోజకవర్గంలో 'పల్లెపండుగ' కార్యక్రమంలో శంకుస్థాపన చేసిన రహదారుల నిర్మాణం పూర్తికాగా, స్థానికఎమ్మెల్యే వసంత వెంకట క ృష?ప్రసాదు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో రూ.1.65 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే క ృష?ప్రసాదు గారు బుధవారం ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వసంత వెంకటక ృష?ప్రసాదమాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో భారీ ఎత్తున సిమెంట్ రహదారుల నిర్మాణాలను చేపట్టినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం రహదారుల నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం రహదారుల అభివ ృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం కూటమి సర్కారు నేత ృత్వంలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పప్పుశనగ 7 క్వింటాల్ ఎకరానికి దిగుబడి..

**భూసార ఆధారిత ఎరువుల వాడకం ద్వారా మంచి దిగుబడులు...**

**ఏఓ పవన్ కుమార్..**



వెలుగోడు జనవరి 29 పల్లె వెలుగు బోయరేవుల గ్రామంలో పప్పుశనగా పంట కొత్త ప్రయోగాలను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ మండలంలో సాగుచేసిన పప్పుశనగ ఎకరాకు ఏడు క్వింటాల్ దిగుబడి వచ్చిందని, రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం వలన మంచి దిగుబడి వచ్చాయని తెలిపారు. భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను ఎంచుకోవడం వల్ల, పంటలకు సరైన పోషకాలు లభిస్తాయి, దీంతో పంటల దిగుబడి పెరుగుతుంది. భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను ఎంచుకోవడం వల్ల, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చు సాగు ఖర్చు తగ్గించుకుని లాభం పొందవచ్చని రైతులకు ఏఓ తెలియజేశారు. బోయరేవుల గ్రామంలో 161/3, 162/1 సర్వే నెంబర్లో చేపట్టిన పప్పుశనగ పంట కొత్త ప్రయాగాల్లో 5%ఇ%5 విస్తీర?ంలో 4.92, 4.36 కేజీలు వచ్చినది. మండలంలో పప్పుశనగా 6-7 క్వింటాలు దిగుబడి ఎకరానికి వస్తుందని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో వారి తోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అజిత్ కుమార్ రెడ్డి, అర్పత్ ఇన్సూరెన్స్ ఏజెంట్ ఖలీల్ పలువురు రైతులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా ప్లాట్లు వేస్తే చర్యలు

**- తహసిల్దార్ ఉమరాణి**

కొత్తపల్లి : జనవరి 29 పల్లె వెలుగు గ్రామాలలో ఉన్న రైతులు వ్యవసాయ భూమిలో అనుమతులు లేకుండా ప్లాట్లు వేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తహసిల్దార్ ఉమారాణి తెలిపారు. బుధవారం మండలంలోని నందికుంట గ్రామ శివారులో అనుమతులు లేకుండా వేస్తున్న ప్లాట్ల పనులను ఆపివేయాలని ఆదేశించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూమిని రెవిన్యూ అధికారుల అనుమతులు లేకుండా ఫ్లాట్లు వెయ్యరాదు అన్నారు. చట్ట విరుద్ధంగా నిబంధనలు అతిక్రమిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమ వెంచర్లు, ప్లాట్లు వేసినట్లు తెలిస్తే చర్యలు ఉంటాయన్నారు. అలాగే నందికుంట గ్రామంలో జరుగుతున్న ప్లాట్ల పనుల వద్దకు స్వయంగా వెళ్లి అనుమతుల గురించి అడిగి తెలుసుకుని అనుమతులు లేని కారణంగా వెంటనే పనులు నిలిపివేయాలని సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్లాట్లు వేస్తున్న పలువురిని వెంటనే తమ దగ్గర ఉన్న పేపర్లు తీసుకొని రావాలని ఆదేశించారు. అలాగే ఈ గ్రామంలోనే మరో ప్రదేశంలో ప్లాట్లు వేశారని తమ ద ృష్టికి వచ్చిందని ఎవరైనా లేకుండా ఫ్లాట్లు చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆమె వెంట విఆర్ఓ క ృషా?రెడ్డి గ్రామ సర్వేర్ నాగమణి పలువురు ఉన్నారు.



## పాములపాడు వద్ద ఎన్ హెచ్ 340సి రోడ్డుపై నిర్మించే బ్రిడ్జి ఎత్తు పెంచాలి

**- సిపిఎం ప్రజాసంఘాలు**

కొత్తపల్లి: జనవరి 29 పల్లె వెలుగు కొత్తపల్లి మండలం నుండి పాములపాడు వెళ్లే రోడ్డుకు నేషనల్ హైవే 340 సి పై పాములపాడు వద్ద నిర్మించే బ్రిడ్జి ఎత్తును పెంచి భారీ వాహనాలు రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం నరసింహ నాయక్ మాల మహానాడు తాలూకా నాయకులు పాతకోట రమేష్ డిమాండ్ చేశారు కొత్తపల్లి, పాములపాడు మండలాలలోని దాదాపు 20 గ్రాములు ప్రజలు నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తుంటారు శివపురం సంగమేశ్వరం పుణ్యక్షేత్రాలకు వెళ్లడానికి కర్నూలు ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు పాములపాడు నుండి ఈ రోడ్డు వెంటనే ప్రయాణిస్తుంటారు ఈ 20 గ్రాముల ప్రజలు అవసరాల కొరకు వరిగడ్డి ఇసుక కంకర తదితర మెటీరియల్ తో కూడిన వాహనాలు ఈ రోడ్డు వెంట వస్తుంటాయి కానీ నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాములపాడు వద్ద తక్కువ ఎత్తులో ఇరుకైన బ్రిడ్జి నిర్మిస్తే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది కావున నేషనల్ హైవే అథారిటీ అధికారులు 340 సి రోడ్డుపైన పాములపాడు వద్ద నిర్మించే బ్రిడ్జి ఎత్తును పెంచాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం పార్టీగా ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు



# సీఎం పర్యటన సందర్భంగా హెలిపాడ్ తదితర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చదలవాడ





**పెనుగొండ చీఫ్ బ్యూరో జనవరి 29, పల్లె వెలుగు** పెనుగొండలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందరరేగా ఏర్పాటులను పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు జనవరి 31న రాష్ట్ర ముఖ్యమంత్రి పెనుగొండ శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంను సందర్శించనున్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా తొలుత హెలిపాడ్ ప్రాంతాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, జెసి రాహుల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి సెక్యూరిటీ పర్యవేక్షకులు అడిషనల్ ఎస్పీ రమణ, తదితరులు పరిశీలించారు. పెనుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డు నందు జరుగుతున్న హెలిపాడ్ కాంక్రీట్ పనులను పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులకు తగు సూచనలు చేశారు. అదే ప్రాంగణంలో ప్రముఖులు, అతిపెద్ద ప్రముఖులు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసేందుకు ఏర్పాటు చేస్తున్న ఎల్-వన్, ఎల్ -టు ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్ ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని డిపిఓను ఆదేశించారు.

అనంతరం శ్రీ నగరేశ్వర, మహిషాసురమర్దిని శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంను సందర్శించి నగరేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం, ఆలయానికి ఆనుకుని ఉన్న నిత్యాన్నదాన సత్రం ప్రాంగణంలో జనవరి 31న హోమం నిర్వహించే ప్రాంతాన్ని సెక్యూరిటీ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయంలోని గోశాలను పరిశుభ్రంగా ఉంచి ముగ్గులతో అలంకరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం శ్రీ వాసవి శాంతి ధామ్ ఎళీళీషి గోత్ర సువర? మందిరాన్ని సందర్శించి ఆలయ ట్రస్టీ డాక్టర్ పిఎన్ గోవిందరాజులుతో శాంతి ధామ్ లో నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం అధికారులతో సమావేశమై కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షించారు. ఏ విధమైన లోటుపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల పరిశీలనలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ కె.సుబ్బారావు, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ముఖ్యమంత్రి సెక్యూరిటీ పర్యవేక్షకులు అడిషనల్ ఎస్పీ రమణ, ఆర్డిఓలు దాసిరాజు, ఖతీబ్ కౌసర్ భానో, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఇ.వి సుబ్బారావు, డి.ఎస్.పిలు డాక్టర్ శ్రీ వేద, ఎం వి వి సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఈఈ రామరాజు, డి ఈ ఈ జి. వరలక్ష్మి, డిపిఓ అరుణ శ్రీ, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వరరావు, జిల్లా విద్యుత్ అధికారి రఘునాథ్ బాబు, సర్పంచ్ నక్క శ్యామల, దేవాలయాల తనిఖీ అధికారులు వి.వెంకటేశ్వరరావు, జి.ప్రసాద్, తహసిల్దార్ అనిత కుమారి, ఎంపీడీవో టి.ఎస్ మూర్తి, శ్రీ వాసవి దామ్ సెక్రటరీ కె.రాజా, పెనుగొండ సిఐ ఆర్.విజయ్ కుమార్, ఎస్.ఐ గంగాధర్, అధికారులు, మార్కెట్ యార్డ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రేపు నగరపాలక సర్వసభ్య సమావేశాలు




**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశాలు గురువారం నిర్వహించనున్నట్టు కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక ఎస్బిఐ కాలనీలోని కౌన్సిల్ హాలులో ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం 12 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించి, 9 అజెండాలపై పాలకవర్గ సభ్యులు చర్చించనున్నారని కమిషనర్ వెల్లడించారు. నగర మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, ఎంపిలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు హాజరు అవుతారని తెలిపారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి

## -గ్రామీణ ఉపాధి ఫైల్డ్ అసిస్టెంట్లు యూనియన్



**కొత్తపల్లి: జనవరి 29 పల్లె వెలుగు** కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికేర ఫీల్డ్ అసిస్టెంట్ కుర్వ ఈరన్న ను దారుణంగా హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్, సి ఐ టి యు అనుబంధంతో బుధవారం కొత్తపల్లె మండలం కమిటీ ఆధ్వర్యంలో కొత్తపల్లె ఎంపిడిఓ మేరి కు వినతిపత్రం ఇచ్చారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం అన్ని మండల కార్యాలయంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యక్రమం చేయడం జరిగింది. బాధిత కుటుంబానికి 30 లక్షలు ఏక్సిగ్రెసియా ను,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు నక్కా సంపత్, సుధాకర్,స్వాములు, విజయలక్ష్మి, రామలక్ష్మి, రత్నాకర్, కళ్యాణ్, ఎల్లనాయుడు ,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం వల్లే బ్రిడ్జి సైడ్ వాల్ కూలింది





## అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ మున్సిపల్ చైర్పర్సన్ మాభూన్నిసా...

**నంద్యాల ప్రతినిధి. జనవరి 29 . పల్లె వెలుగు** ):నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని సలీంనగర్లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి ప్రక్కన డ్రైనేజ్ కోసం మట్టిని త్రవ్వడంతో సైడ్ వాల్ కూలిపోయిందని ఈ నిర్లక్ష్యం మున్సిపల్ అధికారులు వల్లే జరిగిందని అక్కడ ప్రజలు తెలియజేశారు.నిన్న తెలుగుదేశం నాయకులు వైఎస్ఆర్ ప్రభుత్వం మరియు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పై బురద చల్లే ప్రయత్నం చేయడం తో నేడు మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా బిర్జిని అధికారులతో పరిశీలించడంతో అధికారులు మా తప్పిదం వల్లే బ్రిజ్ సైడ్ వాల్ కూలిపోయిందని తెలియజేశారు.ఇప్పటికైనా తెలుగుదేశం నాయకులు నిజా నిజాలు తెలుసుకోకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై మరియు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం సరైనది కాదని నంద్యాల వైసిపి నాయకులు తెలియజేశారు.





# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి.

## - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 29 పల్లె వెలుగు** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివ ృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అభివ ృద్ధి పనుల్లో పురోగతి, పారిశుధ్యం, పన్నుల వసూళ్లు, తదితర అంశాలపై వివిధ శాఖ విభాధిపతులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే అన్ని సచివాలయ కార్యదర్శులతో వీడియో కానారేన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగకరమైన పనులను గుర్తించి అనుమతులు మంజూరు చేశామని, ఆ పనులకు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేసి నగర్ అభివ ృద్ధికి క ృషి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్యం మరింత మెరుగ్గా చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని వాటిని తప్పకుండా పాటించాలని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అందరూ సహకరించాలని అన్నారు. నగరంలో అనుమతులు లేని నిర్మాణాలను, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరగకుండా ప్రణాళిక విభాగం అధికారులు పర్యవేక్షణ చేసి అడ్డకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డి.సి.పి. మహా పాత్ర, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు

## స్థలాన్ని పరిశీలించిన మంత్రి సవిత

**అమరావతి చీఫ్ బ్యూరో జనవరి 29పల్లె వెలుగు** మంగళగిరిలోని ఆటో నగర్ ను ఆనుకుని హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర?యించింది. దీనిలో భాగంగా హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం పరిశీలించారు. తమిళనాడులోని కంచి తరహాలో హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం నిర?యించింది. 365 రోజుల పాటు చేనేత కార్మికులకు పని కల్పించాలన్న లక్ష్య సాధనలో భాగంగా హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేయనున్నది. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.





# మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది

**వక్ఫ్ ఆస్తులను సత్ప్రయోజనాల కోసం వినియోగించాలి**

**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,మైనారిటీ అఫైర్స్ ఎం.ఎ.షరీఫ్**



కర్నూలు, పల్లె వెలుగు .మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం క ృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మైనారిటీ అఫైర్స్ ఎం.ఎ.షరీఫ్ పేర్కొన్నారు.. బుధవారం స్థానిక సంతోష్ నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎపి.మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ తో కలసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మైనారిటీ అఫైర్స్ పరిశీలించారు..ఈ సందరరేగా విద్యార్థులతో సంభాషించారు.. ఈ సందరరేగా ఆయన మాట్లా డుతూ ఇప్పటికీ ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలించడం జరిగిందని, వాటితో పోలిస్తే సంతోష్ నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల లో చక్కని వసతి సదుపాయం, గ్రౌండ్, క్లాస్ రూమ్స్ ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. వక్ేే ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు..సంతోష్ నగర్ లోని బుడ్డా బుడ్డి మసీదుకు (వక్ేే ఆస్తి) సంబంధించి దాతలు దానం ఆరు ఎకరాల భూమిలో నిర్మించిన మైనార్టీ పాఠశాల ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని అన్నారు. వక్ేే భూములను ఇలాగే సత్ర్పయోజనాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.విద్యతోనే మనిషి నాగరిక తతో పాటు సంపూర?మైన జీవితం గడపగలుగు తారన్నారు. విద్యార్థులు పేదరికాన్ని శిక్షగా భావించకుండా విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా క ృషి చేయాలన్నారు.. రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్. అంబేద్కర్ కూడా పేదరికం నుండే ఉన్నత స్థాయికి రావడం జరిగిందన్నారు. తల్లితండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తుంటారని, వారి కలలను సాకారం చేసేలా విద్యార్థులు క ృషి చేస్తూ పోటీతత్వంతో మంచి మార్కులు సాధించాలన్నారు. పదవ తరగతి పునాది కాబట్టి మంచి మార్కులు సాధించేలా బాగా చదవాలని విద్యార్థులను ప్రోత్సహిం చారు.. చూడాలన్నారు. ముస్లిమ్స్ మాత్రమే కాకుండా అందరూ ఉర్దూ భాషను నేర్చుకోవడం వల్ల అదనపు అర్హత పరిగణించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. సంతోష్ నగర్ పాఠశాల ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ తదితర వసతులను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు.. పంచలింగాల ఎపి.మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను కూడా ఆయన సందర్శించారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ సంతోష్ నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రౌండ్, ఇతర వసతులు చాలా వరకు బాగున్నాయని, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ ల నిర్మాణానికి ఎస్టిమేట్లు తయారుచేసి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. పాఠశాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు..సంతోష్ నగర్ పాఠశాలలో చాలా సంవత్సరాల నుండి వంద శాతం ఉత్తీర?త ఉందని, మార్కులు కూడా చాలా బాగా వచ్చాయన్నారు..అదే విధంగా ఈ ఏడాది కూడా పదవ తరగతి విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు.. ధనవంతులకు ఆస్తి డబ్బు, పొలాల్లో ఉంటుందని, పేదరికంలో ఉన్న తల్లిదండ్రుల పిల్లలకు ఆస్తి కేవలం చదువు మాత్రమే అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. చదువు ఒక ఆయుధం లాంటిదని, బాగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకున్నట్లైతే కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని, పది మంది పేద విద్యార్థులకు సాయం చేసే స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులను ఉత్తేజితులను చేశారు..పంచలింగాల గ్రామంలోని బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకి సంబంధించి దిన్నెదేవరపాడులో నిర్మిస్తున్న భవన నిర్మాణం బేస్మెంట్ స్థాయి వరకు వచ్చి ఆగిపోయిందని ప్రిన్సిపల్ కలెక్టర్ ద ృష్టికి తీసుకురాగా, ఇందుకు సంబంధించిన వివరాలతో డిఓ లేఖను తయారు చేయాలని కలెక్టర్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.. బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో సిసి టీవీ కెమెరాల ఏర్పాటుకి ఎస్టిమేట్ లను సిద్ధం చేయాలని కలెక్టర్ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్పీ మహబూబ్ బాషా, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్ బాబు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప చీఫ్ బ్యూరో జనవరి 29 పల్లె వెలుగు చాగలమర్రి, ప్రొద్దుటూరు-వేంపల్లి,రాయచోటి నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులలో భాగంగా బుధవారం వేంపల్లి మండలంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద జరుగుతున్న రోడ్ల విస్తరణ అభివ ృద్ధి పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య , ఆర్ అండ్ బి డిఈ మాధవి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగానికి తనిఖీ

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.వెంకటేశ్వర్లు,**




కర్నూలు పల్లె వెలుగు ..కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ విభాగంలో ఉండే లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ మరియు ఓటి థియేటర్స్, జనరేటర్, తదితర విభాగాలకు సంబంధించిన అభివ ృద్ధి పనులకు తనిఖీ చేసినట్లు తెలిపారు. క్యాన్సర్ విభాగంలో డేకేర్ కీమోథెరపీ ఐపీ పేషెంట్లకు చేస్తున్నట్లు తెలిపారు.క్యాన్సర్ విభాగంలో ఈ రోజు అల్ట్రా సౌండ్ మెషిన్ ను ఇన్స్టాలేషన్ ప్రాసెస్ పూర్తి చేసినట్లు తెలిపారు. క్విడ్ ఆక్సిజన్ మరియు ఆక్సిజన్ పైప్ లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. క్యాన్సర్ విభాగంలో క్లీనింగ్ పనులు పూర్తయినట్లు తెలిపారు. క్యాన్సర్ విభాగంలో ఉన్న జనరేటర్ పనులు జరుగుతున్నాయని అన్నారు. అధునాతనమైన యంత్రాలతో త్వరలో క్యాన్సర్ పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమానికి ఆసుపత్రి , డా.వెంకటేశ్వరరావు, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా..ప్రకాష్, డా.హేమనలిని, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.



# ముస్లిమ్ మైనార్టీ షాది ఖానాలో విస్తృత సమావేశం.





**బేతంచెర్ల ముస్లీం వెల్ఫేర్ నూతన కమిటీ ఎన్నిక.**

బేతంచెర్ల జనవరి 29 పల్లె వెలుగు బేతంచెర్ల ముస్లిం వెలేేర్ కమిటీని శుక్ర వారం నాడు బేతంచర్ల పట్టణంలోని, ముస్లిం మైనార్టీ షాదీఖానాలో, నూతన ముస్లీం వెలేేర్ కమిటిని ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని మండల ఖాజీ నూర్ అహమ్మద్, మాజీ ఎంపీటీసీ బాంబాయి జాకీర్, ముర్తుజావలి సమక్షంలో సమావేశం నిర్వహించారు. వారి సమక్షంలో పాత కమిటీని రద్దు చేస్తూ,నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షునిగా ఎం.ఖాజా హుస్సేన్, ఉపాధ్యక్షునిగా ఎస్.వలి భాష, సెక్రటరీగా కరిముల్లా, జాయింట్ సెక్రటరీగా జుబేర్ ఖాన్, ట్రెజరర్ గా అబ్దుల్ సలాం, మీడియా కోఆర్డినేటర్ గా హిమాయత్,కమిటీ సభ్యులుగా ఫయాజ్, ఫీర్ భాష, దస్తగిరి, మహబూబ్ బాషా, మస్తాన్ వలి, కుమార్ వసీం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందరరేగా వీరు మాట్లాడుతూ, పేద ముస్లింల కొరకు వారి అభివ ృద్ధి కొరకే ముస్లిం మైనారిటీ వెలేేర్ కమిటీని బేతంచర్ల లో స్థాపించడం జరిగిందని, బేతంచర్ల లో ఉన్న ఈద్గాను శుభ్రపరచి, నీటి బోరును వేయించడం జరిగిందని, అదేవిధంగా చనిపోయిన వారిని స్మశానానికి తీసుకు వెళ్లడానికి వాహనాన్ని ఏర్పాటు చేశామని, రంజాన్ తోఫా పేరుతో పండగ సరుకులను, పేద ముస్లింలకు అందజేశామని,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సహాయం కూడా ఈ సంస్థ ద్వారా అంద చేస్తున్నామని వారీ సందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సభ్యులు సలాం, వలి, సద్దాం, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# పర్యావరణ సహితంగా యురేనియం ప్రాజెక్ట్ ను నిర్వహించండి



**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**భద్రతా ప్రామాణాలను ఖచ్చితంగా పాటించాలి**





కడప, చీఫ్ బ్యూరో జనవరి 29: పల్లె వెలుగు పర్యావరణ సహితంగా యురేనియం (యు సి ఐ ఎల్) ప్రాజెక్టు ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

బుధవారం వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(యు.సి.ఐ ఎల్) ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించి సంబంధిత అధికారులతో ప్రాజెక్ట్ పనులు, ఉత్పత్తులు, ఇతర అంశాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... గనుల్లో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా భద్రత ప్రామాణాలను పాటించాలన్నారు.ప్రాజెక్టు నిర్వహణ, భద్రతాపరమైన అంశాల్లో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు. ప్లాంటేషన్( మొక్కల పెంపకం) కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.యురేనియం గనుల వల్ల పరిసర గ్రామాలు ప్రభావితం కాకుండా చూడాలన్నారు.అలాగే జిల్లా విపత్తు నిర్వహణ కమిటీతో సమన్వయం చేసుకుంటూ మాక్ డ్రిల్ లు నిర్వహించాలని అధికారులకు సూచించారు.

మొదట యు.సి.ఐ.ఎల్ అధికారులు ప్రాజెక్టు పై పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. యురేనియం ప్రాజెక్టుకు ఏ పల్లెలు దగ్గరగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.యురేనియం ప్రాజెక్టు (టైలింగ్) వ్యర్థపదార్థాల నిల్వలు, స్టోరేజ్ సామర్థ్యం వంటి అంశాలపై ఆరా తీశారు.300 ఎకరాలలో తుమ్మలపల్లి వ్యాలీలో నూతన వ్యర్థపదార్థాల స్టోరేజ్ ప్రాంతాన్ని గుర్తించినట్లు కలెక్టర్ కు తెలుపగా ఇప్పటినుంచే సర్వే పనులు మొదలుపెట్టి అందుకు సంబంధించిన పనులు పూర్తి చేయాలన్నారు.రోజుకు ఎన్ని టన్నుల యురేనియం ఉత్పత్తి అవుతుందని అధికారులు అడిగి తెలుసుకున్నారు.అలాగే గనుల్లో ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఎన్ని షిఫ్ట్ లు నిర్వహిస్తున్నారని అధికారులు అడిగి తెలుసుకున్నారు.వెంటిలేషన్,హానికర వాయువులు, అంబులెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాసుల రావు,యుసీఐఎల్ అధికారులు సుమన్ సర్కార్, కిషోర్ భగత్, శ్రీకాంత్, మాతి వన్నన్ సంజయ్ చటర్జీ, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య , ఆర్ అండ్ బి డిఈ మాధవి, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత మెగా వైద్య శిబిరం





## డిటిసి ఎస్ శాంత కుమారి,

**కర్నూలు పల్లె వెలుగు** ..కర్నూలు నగరం లోని జిల్లా గ్రంథాలయంలో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ల కె రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్, ఆధ్వర్యంలో బుధవారం జిల్లా గ్రంథాలయంలో డ్రైవర్లకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు,

ఈ కార్యక్రమాన్ని మదర్ తెరిసా ఇంటిగ్రేట్ నేషనల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ మరియు మైండ్స్ స్వఛరేద సేవ సంస్థ వారి సహకారంతో మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేజీ గంగాధర్ రెడ్డి, మదర్ తెరిసా సొసైటీ సంస్థ ప్రెసిడెంట్ ఎల్ దౌమని, మెడికవర్ ఆసుపత్రి, శాంతి రామ్ కంటి ఆసుపత్రి, రోజా స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్, వారిచే ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీపీ షుగర్ ఈ సి జి కంటి చెవి మరియు కంటి పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి మాట్లాడుతూ, జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డ్రైవర్లు తమ యొక్క ఆరోగ్య స్థితి గతులను ద ృష్టిలో ఉంచుకొని బీబీ షుగర్ కంటి పరీక్షలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంచుకోవాలని తెలిపారు. ఆరోగ్య పరిస్థితులు చక్కగా ఉండడం వల్ల వారితో ప్రయాణిస్తున్నటువంటి వాహనంలోని ప్రయాణికుల రక్షణ చక్కగా చూసుకుంటూ వాహనం నడపాలని తెలిపారు. గోల్డెన్ అవర్ అంటే ప్రమాదం జరిగినప్పుడు ఒక గంట సమయాన్ని గోల్డెన్ అవర్ అంటారని అన్నారు వాహనం ప్రమాదం జరిగినప్పుడు ప్రధమ చికిత్స చేసి వారిని త్వరితగతిన వైద్యశాలకు తీసుకోని పోవడం వల్ల ప్రాణాలు రక్షించడానికి అవకాశం ఎక్కువగా ఉందని ఆమె పేర్కొన్నారు, ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా క్షతగాత్రుల ను సరైన సమయంలో వైద్యశాలకు తీసుకెళ్లడం వల్ల మీపై ఎలాంటి కేసులు కేసులు పెట్టడం జరగదని మరియు కోర్టుకు పిలవడం ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వం గుడ్ సమ్మరిటన్ యాక్ట్ కింద తగిన విధంగా గౌరవించడం మరియు ఐదువేల రూపాయలు ఇవ్వ డం జరుగుతుందన్నారు. ఈ సందరరేగా ఆర్టీవో భరత్ చవాన్, మాట్లాడుతూ డ్రైవర్లు వైద్య పరీక్షలు తప్పనిసరి విధి ఆరు నెలలకు కండిషన్ బట్టి ఆరోగ్యపరీక్షలు చేసుకోవాలని కంటి పరీక్షలు బీపీ షుగర్ తప్పనిసరిగా పరీక్షించుకోవాలి, అలాగే తెల్లవారుజామున రెండు గంటల నుంచి ఫేస్ వాష్ అండ్ మూ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొఖం కడుక్కొని ప్రయాణం చేయడం వల్ల నిద్ర మత్తు వదిలి రోడ్డు మీద జాగ్రత్తగా నడపడానికి వీలవుతుందని తెలిపారు. అలాగే మంచి అలవాట్లు కలిగి ఉండాలని అన్నారు, వాహనం నడిపేటప్పుడు, సెలోఫోన్లో మాట్లాడడం వాహనం నడుపుతూ వేరే ఆలోచనలో ఉండకూడదని తెలియ జేశారు. కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్, లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాద న్నారు. అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాద కరమన్నారు ముఖ్యంగా వాహనాదారులు సెలోఫోనే మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాద కరమన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహనాల్లో ఉంచుకొని వాహనాలు నడపాలని ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర కుమార్, నాగరాజ నాయక్, సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్ గణేష్ బాబు, డాక్టర్ జైన్, డాక్టర్ అబ్దుల్ రహీం, డాక్టర్ అహ్మద్, డాక్టర్ కౌసర్, మరియు హాస్పటల్ సిబ్బంది, మరియు లారీ యూనియన్ నాయకులు మరియు ఆటో నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన




**కర్నూలు పల్లె వెలుగు** రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు బుధవారం అనగా కర్నూలు జిల్లా ప్యానెల్ న్యాయవాదులకు, ప్యారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ భవనంలో పర్యావరణ మరియు నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రిగారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందిరిపై ఉందని పర్యావరణాన్ని రక్షించుకుంటే ముందు తరాలకు మంచి జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని తెలిపారు, నీటి వనరుల పరిరక్షణ పైనా, నీటి కాలుష్యం నివారణ గురించి వివరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీంద్ర బాబు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది కర్నూల్ నగరంలో వున్న చేత్తను సకాలంలో సేకరిస్తూ నగరాన్ని పర్యావరణ హితంగా వుంచుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏం. శ్రీనివస రావు , కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి. కిశోర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.మనోహర, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ నారాయణ రెడ్డి, ప్యానెల్ న్యాయవాదులు, యువ న్యాయ వాదులు, ప్యారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి..



జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 29 పల్లె వెలుగు** జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్మీడియేట్ థియరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 55 పరీక్షా కేంద్రాల్లో మార్చి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు నిర్వహిస్తున్నామని, పరీక్షలకు 33,511 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షా అనంతరం తిరిగి వారి స్వస్థలాలకు చేరుకునేలా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత బస్సుల ఫిట్ నెస్ ను ముందుగానే పరిశీలించుకోవాలని కండిషన్ లో ఉండేటట్టు చూచుకోవాలన్నారు. కొన్ని అధనపు బస్సులను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు, ప్రాక్టికల్స్ నిర్వహించే అన్ని సెంటర్లలో సిసి కెమేరాల నిఘా ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాలను నో సెల్ ఫోన్ జోన్ గా నిర్ధేశించడం జరిగిందని పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ 08812-230197 ఫోన్ నెంబరుతో ఏర్పాటు చేశారని, దీంతో పాటు కలెక్టరేట్, పోలీస్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హాల్ టిక్కెట్ల విషయంలో విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాక్టికల్స్.థీయరీ పరీక్షలకు ఫ్లైయింగ్ స్కాడ్లు, సిట్టింగ్ స్కాడ్లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్ల ను ఉదయం 8.30 గంటల నుంచి పరీక్ష ముగిసేవరకు ఆయా షాపులను మూసివుంచాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలుతీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను



కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు, పారిశుద్యం ఏర్పాట్లను ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆయా అధికారులకు అప్పగించిన విధులను అందరూ బాధ్యతతో నిర్వహించి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్-163 బిఎన్ఎస్ఎస్ అమలు చేయాలన్నారు. ప్రశ్నాపత్రాలను తరలించే సమయంలో ఆ వాహనాలకు జిపిఎస్ ఉండేలా పరిశీలించుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి (ఆర్ఐఓ) కె. చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 29 పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్(ఒకేషనల్), ఫిబ్రవరి 10 నుంచి నుంచి 20వ తేదీ వరకు 69 పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్(జనరల్) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారుఈ సమావేశంలో అధనపు అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్ఐఓ కె. చంద్రశేఖర్ బాబు, డివిఇవో బి. ప్రభాకరరావు, డిఇసి కమిటీ సభ్యులు కె. యోహాన్, ఎల్. శ్యామ్ కుమార్, బి.వి. శ్రీనివాస్, పి. జ్యోతి, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిపివో కె. అనురాధ లతో పాటు పోస్టల్, వైద్య ఆరోగ్యశాఖ, ట్రాన్స్ కో ,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఈవిఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

### నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచన..



**ఏలూరు చీఫ్ బ్యూరో, జనవరి, 29: పల్లె వెలుగు** ఏలూరు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవిఎం గోదామును జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు.

నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం కలెక్టర్ వెట్రిసెల్వి ఈవిఎం గోదామును సందర్శించి షర్టర్లకు ఉన్న సీళ్లను, ఫైర్ఎక్స్ టింగ్విషర్ లను, సిసి కెమేరాల పనితీరును పరిశీలించారు. అదే విధంగా ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ భద్రతా విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేమన్న చంద్రబాబుకు ధన్యవాదాలు

## పత్రికా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె జనవరి 29 పల్లె వెలుగు** గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి అన్నారు.బుధవారం ఆయన స్వగ ృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేమన్న చంద్రబాబు వ్యాఖ్యలపై ఎద్దేవా చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను మభ్య పెట్టిన చంద్రబాబు ప్రజల ఓట్లతో గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయలేమంటూ తన నిజ స్వరూపాన్ని




బయటపెట్టారని ఇది నిలువునా ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పేరిట విద్యన భ్యసిస్తున్న పిల్లలకు 15వేల రూపాయలు, రైతు భరోసా కింద 20,000, నిరుద్యోగ భ ృతి కింద 3000, 18 ఏళ్ల నుండి ఆడపిల్లలకు 1500 రూపాయలు, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలతో ఊదరగొట్టి ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టి ఎనిమిది నెలలు గడచకముందే పథకాలను అమలు చేయలేమంటూ చంద్రబాబు తన నిజ స్వరూపాన్ని బయటపెట్టారని ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.ప్రభుత్వం దగ్గర ఆదాయం లేదని జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి అప్పులు 14 లక్షల కోట్లు చేశారని, ప్రజలకు మోసం మాటలు చెప్పిన తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారని అన్నారు. సంపద స ృష్టిస్తామన్న చంద్రబాబు ఇసుక మద్యం, మైనింగ్ లీజులు లేకపోయినా ఇటువంటి రాయల్టీలు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయాన్ని తెలుగుదేశం వారు దోచుకుంటున్నారని ,భూముల విలువను పెంచడం, కరెంటు చార్జీలు పెంచడం ద్వారా ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్ని తన అనుచరులకు పార్టీ వారికి దోచిపెడుతుతున్నారని రామిరెడ్డి అన్నారు.ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి నిరసనగా చేపట్టబోయే కార్యక్రమాలకు ప్రజలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

# రేపటి నుంచే రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభం

## మొదటి దఫాలో పౌరులకు అందుబాటులోకి 161 సేవలు వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష




**అమరావతి, చీప్ బ్యూరో జనవరి 29 పల్లె వెలుగు :-** వాట్సాప్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం రేపటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో సీఎం సమీక్షించారు. మొదటి విడతగా పౌరులకు 161 సేవలను ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సీఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 సేవలను ప్రవేశపెట్టనుంది.

దేశంలోనే మొదటి సారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధ ృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అదేవిధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది. రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రెట్టింపు ఉత్సాహం తీసుకురావడం కోసం



**పల్లె వెలుగు జనవరి 29** ఏకల్ అభియాన్ అను సంస్థ ఆచార్య మాతాజీలలో మరింత రెట్టింపు ఉత్సాహం తీసుకురావడం కోసం వారికి సంక్రాంతి కానుక మరియు భరతమాత ఫోటోలు బ్లాక్ బోర్డ్ చార్ట్స్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా మన భారతదేశము లో హిందూ ధర్మము మన సాంప్రదాయాలు బలపరుచుకుంటూ మరింత ఉత్సాహంతో దేశం కోసం ధర్మం కోసం పనిచేసేటువంటి వ్యక్తులు ఇప్పటికీ ఉన్నారు అని ఏకల్ అభియాన్ గర్వంగా చెప్పుకుంటుంది జైశ్రీరామ్ జై హనుమాన్.

# కందిని ప్రభుత్వం కొనుగోలు చేయాలంటే రైతు సేవా కేంద్రములో రిజిష్టర్ చేసుకోవాలి.




**బేతంచెర్ల జనవరి 29 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఎం.పెండేకల్ గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమంను బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో కందిని ప్రభుత్వం నకు,మద్దతు ధరకు అమ్ముకోవడానికి, రైతు సేవ కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించడం జరిగింది. మరియు వేరుశెనగ పంటను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎఈవో మహమ్మద్ మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ జీషన్ పాల్గొనడం జరిగినది.



# చాపిరేవుల గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రదేశాన్ని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల ప్రతినిధి. జనవరి 29 పల్లె వెలుగు ):**నంద్యాల మండలం చాపిరేవుల లో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు ఓ ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్ ఘటనలో ఇద్దరు మ ృతి చెందగా 8 మందికి కాలిన గాయాలు అయ్యాయి. గాయాలతో ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు చికిత్స అందిస్తున్నారని. ప్రమాద ఘటన విషం తెలుసుకున్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రమాదం జరిగిన సంఘటనను పరిశీలించి అక్కడున్నటువంటి వారిని వివరాలు అడిగి తెలుసుకొని వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే ఈ విషయాన్ని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగిందని అనంతరం మంత్రి విజయవాడ పర్యటనలో ఉన్నందున నంద్యాలకు వచ్చిన తర్వాత వారిని పరామర్శిస్తారని తెలియజేశారు . ఇలా జరగడం బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు





# కూలీల సంఖ్య పెంచాలి



**కొత్తపల్లి: జనవరి 29 పల్లె వెలుగు** రోజువారి ఉపాధీ కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ మేరి ఉపాధి సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలలో కచ్చితంగా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని సూచించారు. రోజువారి టార్గెట్లను ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్లు అధిగమించాలన్నారు. కూలీలు కూడా పనులు కొలతల ప్రకారం చేసేటట్లు చూసుకోవాలన్నారు. ఫారంఫండ్స్ ఎస్టీమేషన్, సోక్ ఫీట్లు నిర్మించుకొనేలా చూడాలన్నారు. మండలానికి 550 సోక్ ఫిట్లు మంజూరు అయ్యాయని, వాటిని వెంటనే ప్రజలు నిర్మించుకొనేలా చర్యలు తీసుకొవాలన్నారు. పని ప్రదేశాన్ని తరచూ తనిఖీలు చేయాలని సూచించారు. అడిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ హరిక ృష?, ఉపాధీ హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి



## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. జనవరి 29 . పల్లె వెలుగు ):**జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మంద జావలి అలోన్సా, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్త ృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిధిలో డి అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిజిహెచ్ సూపర్డెంట్, వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని 1957 పాఠశాలలు, 49 కళాశాలలు, 196 ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాసంస్థల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్త ృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని... గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 800 మెడికల్ దుకాణాలున్నాయని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్ ను కలెక్టర్ ఆదేశించారు. మల్బరీ, బంతిపూల చెట్లు,మిర్చి సాగులో గంజాయి పండించే ప్రమాదం ఉందని వీటిని అరికట్టేందుకు సంబంధిత వ్యవసాయం ఉద్యాన వనాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని శైవ క్షేత్రాలలో సాధువులు, స్వాములు మాదకద్రవ్యాలు వినియోగించే అవకాశం ఉందని వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.లి లిజిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుండి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం వుందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 9.63 లక్షల హెక్టార్ల భూముల్లో 3.60 లక్షల హెక్టార్లలో దాదాపు 33% శాతం అటవీ భూములతో పాటు నాగర్ కర్నూల్, గద్వాల, ప్రకాశం, కడప, కర్నూల్, అనంతపురం జిల్లాల సరిహద్దుల్లో ఉన్నాయని ఆయా ప్రాంతాల నుండి మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు నిఘా ఉంచాలన్నారు. అలాగే జిల్లాలో 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు వీటి ద్వారా సరఫరా అయ్యే రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెలోరే సంక్షేమ హాస్టళ్ల నిఘా పెట్టాలని సంబంధిత సంక్షేమ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సెబ్ సూపర్డెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాథ్, నాగజ్యోతి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1 న శ్రీ గౌరీ కేదారనాధ స్వామి దేవాలయ ప్రథమ వార్షిక కళ్యాణ మహోత్సవం





**నంద్యాల అగ్రికల్చర్ . జనవరి 29 పల్లె వెలుగు** స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ తదియా 01-02-2025 తేదీ శనివారం నుంచి 03-02-2025 వ తేదీ సోమవారం వరకు నంద్యాల జిల్లా రైతునగరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి దేవాలయము మహోత్సవంగా శైవాగ మోక్ష విధానంతో దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమ వివరములు:01-02-2015 వ తేదీ శనివారం ఉదయం 9-35 గోపూజ, గణపతి పూజ, పుణ్యహవాచనం, పంచగవ్యం, దీక్ష ఎళీళీత్విక్ వరుణ, అఖండ స్థాపన, అమ్మవారిని పెళ్లి కుమార్తెను చేయుట, నీరాజన మంత్ర పుష్పములు, సాయంత్రం మ ృత్సం గ్రహణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, మూలమంత్ర హోమయులు, ధ్వజారోహణ, ఆలయ బలిహరణ తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 02-02-2025 ఆదివారము ఉదయం గం॥ 8-45 కు నిత్యపూజా విధి, వాస్తు పూజ, హోమం, రుద్ర పరివార దేవతా హోమం, ప్రాత రౌపాసన, రుద్రాభిషేకం, నిత్య బలి హరణ, నీరాజన మంత్రపుష్పములు,

సాయంత్రం 5 గంటల నుంచి సాయమౌపాన హోమములు, నిత్య బలిహరణ, శ్రీ గౌరీ కేదారనాధ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం , విశేష హారతి తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

03-02-2025 వ తేదీ సోమవారం ఉదయం 8.45 గంటలకు నిత్య పూజ విధి, రుద్రాభిషేకం, రుద్ర, పంచ సూక్త, పరివార దేవత హోమాలు, మహా మంగళ పూరా?హుతి, అవ బ ృథ స్నానం, వసంత సమర్పణ, మహదాశీర్వాచనము అనంతరం అన్నప్రసాధ వితరణ, సాయంత్రం 5 గంటలకు రైతు నగరం గ్రామంలో స్వామి వార్ల ఉత్సవవిగ్రహాలతో గ్రామోత్సవం జరుగుతుందని ఈ పూజల్లో భక్తులు పాల్గొని స్వామి వార్ల క ృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ కోరింది.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి




**నంద్యాల ప్రతినిధి. జనవరి 29 .పల్లె వెలుగు** :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నంద్యాల పట్టణంలో పేదలకు ఇళ్ల స్థలాల అర్జీలు ఫిలప్ చేయడం జరిగింది.నందమూరి నగర్ లో శాఖ కార్యదర్శి హుస్సేన్నా ఆధ్వర్యంలో తెలుగు పేట సుంకులమ్మ వీధి లో ప్రసాద్ లోకల్ లీడర్ల ఆధ్వర్యంలో నూనేపల్లి ఏరియాలలో మహిళా సంఘం నాయకురాలు సుశీలమ్మ ఫారుక్ నగర్ లో అర్జీలు ఫిలప్ చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ సీపీఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు తెలిపారు.




# జనం సొమ్ముతో జగన్ జల్సా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఫైర్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 29పల్లె వెలుగు** జగన్ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర?యాలతో రాష్ట్రాన్ని చిన్నభిన్నం చేశారని గత ప్రభుత్వ పాలనపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మండిపడ్డారు జగన్ జల్సా లకు ప్రజాధనాన్ని విచ్చలవిడిగా జరుగు దుర్వినియోగం చేశారని ఆమె ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు 1.40 లక్షల కోట్లు స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా బకాయిలు పెట్టలేదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు 10 లక్షల కోట్లకు ఏడాదికి 71 వేల కోట్ల అసలు వడ్డీ కింద చెల్లింపు భారము 1,40,000 కోట్ల చెల్లింపు ఆర్థిక వ్యవస్థను దివారదీశగా తీసుకెళ్లిన గత వైసిపి ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారన్నారు అవినీతి అక్రమాలను రౌడీయిజం తారాస్థాయిలో చేశారంటూ వైసీపీ సర్కార్ పై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విరుచుకపడ్డారు. గడిచిన ఏడు నెలలు ఆరోగ్యశ్రీ ధాన్యం బకాయిలు ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం బకాయిలు 22, వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందని ఏడాదికి 71 వేల కోట్ల అసలు వడ్డీ చెల్లించాలి ఇది చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండల మారిందని ఎమ్మెల్యే అన్నారు ఐదేళ్ల అధికారిని అడ్డం పెట్టుకొని జగన్ రెడ్డి కుటుంబం 8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు భూ కేటాయింపులు, త్రవ్వకాలు సోలార్ అనుమతులు ఇలా ప్రతిదాంట్లో అశ్విత పక్షపాతానికి వడగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఏపీ గుండెకాయ లాంటి సచివాలయాలను కూడా తాకట్టు పెట్టారని చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కులు కోడిగుడ్లు వాటిలో కూడా పెద్ద ఎత్తున అవినీతిగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు వారు చేసిన పాపాలే శాపంగా మారాయన్నారు 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు బుద్ధి చెప్పారని ఆమె బుధవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

## పాఠశాల విలీనం పై ఆర్డీఓ కు వినతి పత్రం అందించిన చుంచులూరు ఎస్సీ కాలనీ వాసులు.

### సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ..




**మర్రిపాడు . జనవరి 29 ..పల్లె వెలుగు** మర్రిపాడుపాఠశాల విలీనం పై ఆర్డీఓ ను కలిసి వినతి పత్రం అందించిన చుంచులూరు ఎస్సీ కాలనీ వాసులు

ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మూడు,నాలుగు ఐదు తరగతి లను మెయిన్ స్కూల్ లో కలుపుతున్నట్లు తెలుసుకున్న కాలనీ వాసులు అందుకు నిరసనగా నేటి ఉదయం పాఠశాలకు విద్యార్థులను పంపకుండా అదే స్కూల్ ను కొనసాగించాలని లేని పరిస్థితిలో ఎక్కువ విద్యార్థులు ఉన్న ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలని మోడల్ స్కూల్ గా మార్చాలని ఆత్మకూరు ఆర్డీవో కి చుంచులూరు ఎస్సీ కాలనీ ప్రజలు వినతి పత్రం అందజేశారు. అందుకు ఆత్మకూరు ఆర్డీవో తమ విన్నపానికి సానుకూలంగా స్పందించారని ఎస్సీ కాలనీ వాసులు తెలియజేసారు.

# రోడ్డు భద్రత ,ట్రాఫిక్ నియమాలు పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**నంద్యాల క్రైమ్ . జనవరి 29 . పల్లె వెలుగు** ):రహదారి భద్రత మాసోత్సవం సందరరేగా, నంద్యాల పోలీస్ సూపరింటెండెంట్ అధిరాజ్ సింగ్ రాణా, మరియు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, నంద్యాల సబ్-డివిజన్ ఎం. జావలి అల్ఫాన్సో, ఐపీఎస్, వారి సూచనలతో అవగాహన కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధానంగా విద్యార్థులకు రహదారి భద్రతా చర్యలు మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తన గురించి అవగాహన కల్పించడానికి నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా కుమారి ఐశ్వర్య రెడ్డి (డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ), శ్రీకాంత్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ , నంద్యాల, చంద్రబాబు అదనపు ఎస్పీ, నంద్యాల, మరియు బి. మల్లికార్జున గుప్తా, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, నంద్యాల వారు పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండడం వంటి అంశాలపై ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యత గల పౌరుడిగా చేయవలసిన విధులు గురించి అదనంగా, “గుడ్ సమారిటన్ లా” గురించి అవగాహన కల్పించి, ప్రమాద స్థలంలో ఉన్నవారు బాధితులను సహాయపడేందుకు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు.ప్రతినిధి మదన్ మోహన్ కూడా నేషనల్ హైవేలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే టోల్ ప్లాజా అధికారుల విధులు మరియు బాధ్యతల గురించి వివరణ ఇచ్చారు. అవగాహనా కార్యక్రమం అనంతరం, విద్యార్థులతో పద్మావతి నగర్ ఆర్చ్ వరకు సామాజిక బాధ్యతను బలోపేతం చేయడం కొరకు మరియు రహదారి భద్రత కోసం ర్యాలీ చేసినారు ఇందులో విద్యార్థులు మరియు అధికారులు సురక్షిత డ్రైవింగ్ ను ప్రోత్సహించే నినాదాలు ఇచ్చారు. చివరగా, పద్మావతి నగర్ ఆర్చ్ రోడ్ లో మానవ హారముగా ఏర్పరిచి, రహదారి భద్రతను ప్రోత్సహించడంలో ఐక్యతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం నంద్యాల వద్ద వున్న చాపిరేవుల టోల్ ప్లాజా, సహకారంతో నిర్వహించబడింది,

ఇందులో రామక ృష? రెడ్డి డిగ్రీ కాలేజ్, నేషనల్ జూనియర్/డిగ్రీ కాలేజ్, న్యూక్లియస్ జూనియర్ కాలేజ్, వెంకటేశ్వర జూనియర్ కాలేజ్, మరియు సిఎంఆర్ జూనియర్ కాలేజ్, నంద్యాల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఫీల్డ్ పర్యటనల ద్వారా పరిశ్రమలపై అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 29 . పల్లె వెలుగు** శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజ్, నంద్యాల (ఆటోనమస్), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, ఐఈ (ఐ) ఆధ్వర్యంలో, జనవరి 29, 2025 న ఒక రోజు పారిశ్రామిక పర్యటనను ఆకాశవాణి - ఆల్ ఇండియా రేడియో, కర్నూలుకు విజయవంతంగా నిర్వహించారు. ఈ పర్యటన విద్యార్థులకు రేడియో ప్రసార వ్యవస్థలపై ప్రాథమిక అవగాహనతో పాటు పరిశ్రమలలో ప్రత్యక్ష అనుభవాన్ని అందించడంలో ప్రత్యేకంగా నిర్వహించబడింది. విద్యార్థులకు ఫీల్డ్ పర్యటనల ద్వారా నేరుగా పరిశ్రమలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమపు ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం మరియు ఈ సి ఈ విభాగాధిపతి డాక్టర్ వై. మల్లికార్జున రావు కీలక పాత్ర పోషించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా ప్రొఫెసర్ మొహమ్మద్ ఇలియాస్, ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాసరావు, ప్రొఫెసర్ మేరీ శ్వేత మరియు ప్రొఫెసర్ కె. వినోద్ కుమార్ ఉన్నారు. పర్యటన విద్యార్థులకు పరిశ్రమ అవసరాలపై లోతైన అవగాహనను అందించడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపరచడంలో కీలకంగా సహాయపడింది.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్..



**ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి..**
**ఫిబ్రవరి10 వరకు నామినేషన్లు స్వీకరణ..**
**ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న కౌంటింగ్..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ఏలూరు నంది బ్యూరో,జనవరి, 29: పల్లె వెలుగు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్నిరాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె. వెట్రిసెల్వి కోరారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఆ షెడ్యూల్ ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ఆరోజు నుండి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లు స్వీకరణ, ఫిబ్రవరి 10న నామి నేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13న నామినేషన్ల ఉపసం హరణ ఉంటుం దని తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8.00 గం. నుండి సాయంత్రం 4.00 గం. వరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, మార్చి 3వ తేదీన కౌంటింగ్ ఉంటుం దన్నారు. మార్చి 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు. ఈ



ఎన్నికలకు సంబంధించి ఏలూరు జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుం దన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గంలో అల్లూరి సీతారామ రాజు, కాకినాడ, డా. బి.ఆర్. అంబే ద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 440 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిలో 3,15, 261 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అదే విధంగా ఈ ఎన్నికల నేపద్యం లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా లలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుం దన్నారు. ఈసమావేశంలోజిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వ రరావు, నెరుసు నెలరాజు(బిజెపి), ఎస్. అచ్యుత బాబు(టిడిపి), డివిఎన్ విడి ప్రసాద్(సిపిఐఎం), ఎం. క ృష?(జనసేన), ఎ. రతన్ కాంత్(బిఎస్పీ)పాల్గొన్నారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు కర్నూలులోనే ఏర్పాటు చేయాలి.



వెలుగోడు జనవరి 29 పల్లె వెలుగు రాయలసీమ భవిష్యత్తుకు అత్యంత కీలకమైన క ృషా?నది యాజమాన్య బోర్డ్ పై ప్రభుత్వము పునః సమీక్షించి, కర్నూలులో ఏర్పాటు చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. ఆ మేరకు నాయకులు బుధవారము తాహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారము నీటి వాటా హక్కులను రాయలసీమ కు కేటాయించాలని , రాయలసీమలోని కేసీ కెనాల్ , ఎస్ ఆర్ బి సి , తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలు మరియు వివిధ ప్రాజెక్టుల ద్వారా 19 లక్షల ఎకరాలకు చట్టబద్ధ నీటి హక్కు ఉన్నప్పటికీ , కేవలము 8 లక్షల ఎకరాలకే నీరు లభిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ముక్కమల్ల భాస్కర్ రెడ్డి, నసురుల్లా ఖాన్, రామచంద్రారెడ్డి, రవికుమార్ , రామక ృషా?రెడ్డి పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్ పి టి సి చాంద్ బాషా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 29, పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ జెడ్పీటిసి సుద్దపల్లె చాంద్ బాషా గత కొద్ది రోజుల క్రితం మోటార్ బైక్ ప్రమాదంలో చనిపోయిన సంగతి విధితమే. అప్పుడు అంత్యక్రియలకు రాలేకపోవడంతో బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కోట కందుకూరు గ్రామానికి వెళ్లి చాంద్ బాషా వారి కుటుంబ సభ్యులను, భార్య, పిల్లలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం, భూమా కుటుంబం ఎల్లవేళలా మ ృతి చెందిన చాంద్ బాషా కుటుంబానికి అండగా ఉంటుందని, ఆయన పిల్లల చదువులకు అయ్యే ఖర్చు మేము చుసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్ నన్నే భాయ్ గారి జిల్లాని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా నిలువలు అమ్మకాలపై ఆకస్మిక తనిఖీ

**-ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి ఆంజనేయులు**



కొత్తపల్లి: జనవరి 29 పల్లె వెలుగు మండల కేంద్రంలోని మనగ్రోమోర్ సెంటర్ నందు యూరియా నిలువలు, అమ్మకాలపై ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి. ఆంజనేయ బుధవారం మండల వ్యవసాయాధికారి మహేష్తో కలసి ఆకస్మీక తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లు, నిలువలు, అమ్మకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. క ృత్రిమ కొరత స ృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా మండలంలోని ముసలిమడుగు, ఎర్రమఠం గ్రామాల పోలిమేరల్లోని పంటపొలాల్లో పాలంపిలుస్తుంది. కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రబీసీజన్ లో పంటలు సాగుచేసుకొన్న రైతులు పంటనమోదు తప్పకుండా చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ పద్ధతులు, పురుగు, తెగుళ్ల నివారణ, యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతుసేవ కేంద్ర సిబ్బంది రవీంద్ర నాయక్, గౌరమ్మ, రైతులు పాల్గొన్నారు.

## 18 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

**కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 65 మంది అభ్యర్దులు ఎంపిక.**



కర్నూలుపల్లె వెలుగు ..పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ాూ్రూా% రెండవ బెటాలియన్ లో 18 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. కోర్టు కు అభ్యర్ధన చేసుకుని అర్హత సాధించిన రాష్ట్రంలోని పలు జిల్లాల వారీగా వచ్చిన హెూంగార్డు అభ్యర్దులకు దేహాదారుడ్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 209 మంది పురుష , మహిళా హెూంగార్డు అభ్యర్దులు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.

అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 82 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 30 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 64 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 18 వ రోజు 65 మంది అభ్యర్దులు అర్హత సాధించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ తో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు ఉన్నారు.





## షార్ట్ సర్క్యూటుకు సీడ్ పత్తి దగ్ధం

**సుమారునాలుగు లక్షల ఆస్తి నష్టం**



దొర్నిపాడు జనవరి 29 పల్లె వెలుగు ఆరుకాలం కష్టించి సీడు పంట సాగు చేస్తే పంట చేతికి వచ్చింది లే అనుకుంటేకరెంటు షార్ట్ సర్క్యూట్ రూపంలో పండిన సుమారు 15 క్వింటాళ్ల పత్తి దగ్ధమై సుమారు నాలుగు లక్షల ఆస్తి నష్టం సంభవించినసంఘటన దొర్నిపాడు గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కళావంతుల బాబు ఎకరానికి 43 వేల రూపాయలు కౌలు చెల్లించి 5 ఎకరాలు భూమి కౌలుకు తీసుకొని సీడు పత్తి సాగు చేసాడు మూడు ఎకరాల్లో వచ్చిన పత్తి పంటను మిద్దెపై ఆరబెట్టగా కోతులు తీగలపై వేలాడడంతో షార్ట్ సర్క్యూట్ జరిగి పత్తిదగ్ధం కావడంతోకావడంతో సుమారు నాలుగు లక్షల నష్టం సంభవించిందని రైతు బాబు తెలిపారు ఆయన మాట్లాడుతూ సెంటు భూమి కూడా లేని నేను కౌలుకు తీసుకొని సాగు చేస్తే అగ్నికి ఆహుతి అయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం పేద రైతుపై దయవుంచి నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులు కోరారు

## జలాశయంలో చేప పిల్లల విడుదల



వెలుగోడు జనవరి 29పల్లె వెలుగు వెలుగోడు రిజర్వాయర్ నందు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 5 లక్షల చేప పిల్లలను అన్నారపు శేషా రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ 40% సబ్సిడీతో చేప పిల్లలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ రాఘవ రెడ్డి, మత్స్య అభివ ృది అధికారి పామన్న, భరత్ లాల్ నాయక్, జిల్లా మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ నవీన్, ప్రజా ప్రతినిధులు అబ్దుల్ కలాం, శంకర్ రెడ్డి మత్స్య సహాయకులు ఉదయ్, చంద్ర మోహన్, అనోక్ తదితరులు పాల్గొన్నారు.



# త్వరలోనే అక్రెడిటేషన్ల జీవో!

## మంత్రి కొలుసు పార్థసారథి హామీ! మంత్రితో ఏపీయుడబ్ల్యుజే భేటీ!



**అమరావతి , పల్లె వెలుగు జనవరి 29:** అక్రెడిటేషన్ల జీవోపై కసరత్తు పూర్త య్యిందని , త్వరలోనే జీవో విడుదల చేసి సకాలంలోనే అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని సమాచార పౌర సంబంధాలు, గ ృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో తనను కలిసిన ఎ.పి.యు.డబ్ల్యు.జే. ప్రతినిధి బ ృందానికి మంత్రి ఆమేరకు హామీ ఇచ్చారు.

మంత్రిని కలిసిన బ ృందంలో ఏ.పీ.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి .సుబ్బారావు , ఐజేయూ జాతీయకార్యదర్శి డి.సోమసుందర్ , యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.జయరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వి. సురేష్ కుమార్ రెడ్డి ఉన్నారు. అక్రెడిటేషన్ల సంఖ్యను కుదించడం కోసం గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలను తొలగించి , అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు దక్కేటట్లు చూడాలని యూనియన్ నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో అక్రెడిటేషన్ కమిటీలకు గతంలో ఉన్న విచక్షణాధికారాలను పునరుద్ధరించాలని, అక్రెడిటేషన్ల జీవో విడుదలలో జాప్యం లేకుండా చూడాలని , ఏపీయుడబ్ల్యూజే ప్రతినిధి బ ృందం కోరింది.

మంత్రి కొలుసు పార్థసారథి యూనియన్ నాయకుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. జీవో పై కసరత్తు పూర్తయ్యిందని, త్వరలోనే జీవో విడుదల అవుతుందని, అర్హులందరికీ అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ సందరరేగా మంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ జి.అనిత తో కూడా యూనియన్ నాయకులు భేటీ అయ్యారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు , విద్యుత్ ఒప్పందాలు రద్దు కొరకై జనవరి 30న ఆళ్లగడ్డలో జరుగు సిపిఎం రాష్ట్ర జాతాను జయప్రదం చేయండి.



**ఆళ్లగడ్డ: ప్రతినిధి జనవరి 29 పల్లె వెలుగు** ఈనెల 30 వ తేదీన ఆళ్లగడ్డలో జరిగే సిపిఎం రాష్ట్ర జాతా ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు టి.రామచంద్రుడు ఒక ప్రకటనలో తెలిపారు.. సిపిఎం పార్టీ రాష్ట్ర 27వ మహాసభలు ఫిబ్రవరి 1, 2, 3 వ తేదీలలో నెల్లూరులో జరగనున్న సందరరేగా నంద్యాల నుండి మహాసభల జయప్రదం కోరుతూ , రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్తు పై కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర జాత ఈనెల 30న ఉదయం నంద్యాల నుండి ప్రారంభమవుతుందన్నారు. జనవరి 30వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలకు ఆళ్లగడ్డ కు చేరుకుంటుందని, ఈ సందరరేగా ఆళ్లగడ్డ సంత మార్కెట్ వద్ద కళాకారుల తో కళారూపాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం జాత చాగలమర్రి మీదుగా పొద్దుటూరు, మైదుకూరు, బద్వేలు మీదుగా నెల్లూరుకు ఫిబ్రవరి ఒకటో తేదీ చేరుకుంటుందనీ రామచంద్రుడు తెలిపారు. ఈ సందరరేగా ఆళ్లగడ్డలో జరిగే జాత కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు పాల్గొనీ రాష్ట్ర జాతను జయప్రదం చేయాలని కోరారు.ఈ ప్రచార జాతా ప్రధానంగా విద్యుత్తు చార్జీల ఒప్పందాలు రద్దు చేయాలని, ట్రూ అఫ్, ఇంధనఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అదాని అవినీతిపైన విచారణ జరిపించాలని కోరుతూ గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు ఎమ్ ఎ.గఫూర్ గురువారం ఉదయం నంద్యాలలో ప్రారంభిస్తారని ఈ జాత లో నాయకులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కళాకారులు పాల్గొంటారని తెలిపారు.

## నేషనల్ హైవే అండర్ బ్రిడ్జిని పరిశీలించిన డిఎస్పి



**పాములపాడు జనవరి 29 పల్లె వెలుగు** -పాములపాడు-చెలిమిళ్ళ గ్రామాల మధ్య నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి అండర్ బ్రిడ్జిని ఆత్మకూరు డిఎస్పి- ఆర్. రామాంజీ నాయక్, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు లు పరిశీలించారు. గత వారం రోజులుగా ఇక్కడ రైతుల భారీ వాహనాలు దాటడానికి అండర్ బ్రిడ్జి హైట్ పెంచాలని, హైవే రోడ్డు పక్కన ఇరువైపులా సర్వీస్ రోడ్డును కూడా వేయాలనే డిమాండ్లతో చెలిమిళ్ళ గ్రామ సర్పంచ్ కోట్ల.చంద్రారెడ్డి, లింగాల గ్రామ సర్పంచ్ పూజల.బాల మల్లేష్ రెడ్డి, సిపిఎం పార్టీ, ఏపీ కౌలు రైతు సంఘం నాయకుడు టి. వెంకటేశ్వరరావు, చెలిమిల్ల ఎంపీటీసీ- గాండ్ల.సురేష్,ఎం.రాజు, గోపాల్, లక్షల గౌడు, ఏం.సి. నారాయణ, మహమ్మద్ గని, అబ్రహం,రంగస్వామి, మండల కౌన్సిల్ మెంబర్ సయ్యద్. ముర్తుజా అలి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు కే.ఎన్.వి. ప్రభాకర్, వివిధ గ్రామాల ప్రజలు పనులను అడ్డుకోవడం జరిగింది. బాధితులకు డీఎస్పీ- ఆర్. రామాంజి నాయక్ మీ సమస్యలను పైఅధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి... గ్రామ సర్పంచ్ నిర్మలమ్మ



**జూపాడుబంగ్లా జనవరి 29 పల్లె వెలుగు** పాడి రైతుల అభివ ృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని గ్రామ సర్పంచ్ నిర్మలమ్మ తెలిపారు. మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ నిర్మలమ్మ ప్రారంభించారు. పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి సంపదనం పెంపొందించే ద ృష్టితో ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా డాక్టర్ పావని రెడ్డి మాట్లాడుతూ పోషకాలు పాటించవలసిన మెలకువలను వివరించారు . పశుపోషకుల సందేశాలను నిష్పత్తి చేశారు. అనంతరం గేదెలు దూడలు గొర్రెలకు అవసరమైన పరీక్షలు చేశారు .పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఏదో ఇంజక్షన్స్ గరకోష వ్యాధి చికిత్సలు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. పది గరకోశ వ్యాధులు కలిగిన పశువులను చికిత్స 30 లేక దూడలకు 40 పెద్ద పశువులకు 250 సన్న జీవాలకు నట్ట నివారణ మందులు త్రాపించడం జరిగిందన్నారు . సన్న జీవాల్లో పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలలో భాగంగా డాక్టర్ కార్తీక లక్ష్మి సమక్షంలో ల్యాబ్ టెక్నీషియన్ శాంతి ఆధ్వర్యంలో 33 రక్త నమూనాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఎస్ వెంకటేష్ యాదవ్ ఐ ఎస్ ఏ హేమంత్ కుమార్ ఐ ఎస్ ఏ నిరీష ఏ హెచ్ ఏ మరియు సుంకన్న గోపాలమిత్ర టిడిపి నాయకుడు శివానందరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయండి - డీఈవో జనార్దన్ రెడ్డి.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసిన - డి ఈవో.



**రుద్రవరం ప్రతినిధి జనవరి 29 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరియు మండల పరిధిలోని ఎర్రగుడిదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం నాడు డీఈవో జనార్దన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర?త సాధించే విధంగా ఉపాధ్యాయులు క ృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులతో మంచి స్నేహ స్వభావశైలితో మెలగాలన్నారు. అలా మెలగడం వలన విద్యార్థులు చదువు, క్రీడలలో నైపుణ్య కనబరుస్తారని ఆయన తెలిపారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల పట్ల మంచి భక్తి బావంతో, క్రమశిక్షణతో మెలగాలన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు ఉపాధ్యాయులే దేవుళ్ళని అన్నారు. అలాగే పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులను చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఆయన వెంట రుద్రవరం విద్యాశాఖ అధికారి వీరరాఘవయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, వైస్ ప్రిన్సిపల్ దస్తగిరి రెడ్డి, ఎర్రగుడిదిన్నె ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, సి అర్ పి రామయ్య, పాఠశాలల్లోని ఉపాధ్యాయ బ ృందం ఉన్నారు.



## నల్లవాగుపల్లెలో అంగరంగ వైభవంగా పూజలు అందుకున్న అహోబిలేషుడు

### గ్రామంలో నెలకొన్న పండుగ వాతావరణం

**రుద్రవరం ప్రతినిధి జనవరి 29పల్లె వెలుగు** పారువేట ఉత్సవాలలో భాగంగా అహోబీలేషుడు బుధవారం నాడు నల్లవాగుపల్లె చేరుకున్నాడు. గ్రామాల్లో భక్తులు జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాద వరద స్వాముల వారికి విశేష పూజలు నిర్వహించారు. గ్రామ సమీపంలోకి పారువేట పల్లకి చేరుకోగానే గ్రామస్తులు మేళ తాళాలతో ఎదురెల్లి పల్లకి వద్దకు చేరుకుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా గ్రామంలోకి స్వాగతించారు. పల్లకి గ్రామంలోకి చేరుకోగానే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. బుధవారం పారువేట పల్లకి గ్రామంలో ముస్తాబు చేసిన తెలుపులపై కొలువుదీరారు. అనంతరం పండితులు సతీష్ చేతుల మీదుగా భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. పారవేట ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## రీ సర్వే పనులను పరిశీలించిన తాసిల్దార్

**పాములపాడు జనవరి 29పల్లె వెలుగు** మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను తాసిల్దార్ సుభద్రమ్మ పరిశీలించారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ సర్వేను ఎటువంటి తప్పులు కు చావు లేకుండా నిర్వహించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు ఆమె వెంట తిరిగి సర్వే డిప్యూటీ తాసిల్దార్ సుప్రియ వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు



## శీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు...

**రుద్రవరం ప్రతినిధి జనవరి 29 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి దేవస్థానం నందు బుదవారం చొల్లంగి అమావాస్య సందరరేగా ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. బుదవారం సాయంత్రం స్వామివారిని వేద పండితుడు వారణాశి గోపి శర్మ ప్రత్యేకంగా అలంకరించి, ఆకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కర్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్త బ ృందం ప్రసాద వితరణ మరియు అల్పాహారం ఏర్పాటు చేశారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి






## మహానంది వ్యవసాయ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన స్పోర్ట్స్ మీట్

**మహానంది జనవరి 29 పల్లె వెలుగు** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆంగ్రు డిఎస్‌ఏ డాక్టర్ జి. కరుణ సాగర్ పేర్కొన్నారు.బుధవారం మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో ఆంగ్రు పాలటెక్నిక్ క్రీడలు ఘనంగా ప్రారంభించారు. మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీ న్ డాక్టర్ వి.జయలక్ష్మి అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి,క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగ్రు పాలిటెక్నిక్ డైరెక్టర్ డా. ఎన్.సీ. వెంకటేశ్వర్లు, ఏ డి ఆర్ డా. ఎం. జాన్సన్, మహానంది ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ హెడ్ అంగ్రు రవికాంత్ రెడ్డి, ఆఫీసర్ ఇంచార్జ్ ఆఫ్ స్టూడెంట్ ఆక్టివిటీస్ డాక్టర్. ఎల్ వి విజయభాస్కర్ పాల్గొన్నారు.ఆంగ్రు డిఎస్‌ఏ డాక్టర్ జి. కరుణ సాగర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, మానసిక ద ృఢత్వాన్ని, సమయానుసారం నిర?యాలు తీసుకునే సామర్థ్యాన్ని కూడా పెంచుతా యన్నారు. ప్రతి క్రీడలో సవాళ్లు, ఒప్పందాలు ఉంటా యని, అవి విజయం, ఓటమి ద్వారా జీవితానికి ఎంతో విలువైన పాఠాలను నేర్పిస్తాయన్నారు.పోటీ తత్వాన్ని, క్రీడా స్ఫూర్తి ప్రదర్శించడం, వ్యక్తిత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ఈ క్రీడోత్సవాలలో 20 పాలిటెక్నిక్ కళాశాలల నుండి పాల్గొంటున్న,ప్రతి విద్యార్థికి నా శుభాకాంక్షలు అని తెలిపారు.కళాశాల అసోసియేట్ డీన్ డా.వి. జయలక్ష్మి మాట్లాడుతూ..

చదువుతో పాటు ఆటలు కూడా అంతే ముఖ్యం అని,శారీరకంగా ద ృఢంగా ఉండడానికి, ఆరోగ్యం కోసం, ఎదుగుదల కోసం ఆటలు శారీరక వ్యాయామంగా పనిచేస్తా యన్నారు.స్పోర్ట్స్ మీట్ నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన యూనివర్సిటీకి మనఃపూర్వక క ృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,నాన్-టెచింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.





## శనగ పంట లో గ్యాప్ పొలం బడి కార్యక్రమం.




**నందికొట్కూరు జనవరి 29 పల్లె వెలుగు** శనగ పంటలో ఆశించే లద్దె పురుగులు మరియు కాయతొలిచే పురుగుల, నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించకపోతే వేరు కుళ్ళు,మొదల కుళ్ళు తెగులు ఆశించి పంట కు నష్టం కల్గిస్తాయని విత్తినప్పటి నుండి 25రోజుల వరకు గుడ్ల సుముదాయని ఏరి నాశనము చేయాలనీ వేప నూనె తో పిచికారీ చేయాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ పరిశోధన నంద్యాల జిల్లా ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఏ రామక ృషా?రావు రైతులకు సూచించారు. బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని శాతన కోట మరియు మల్యాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి షేక్షావలి ఆధ్వర్యంలో సెనగ పంటలో గ్యాప్ పొలంబడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రాంతీయ పరిశోధన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రామక ృషా?రావు శనగ పంటలో సస్యరక్షణ పద్ధతులను తెగుళ్ల నివారణ పై రైతులు అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది శాంతి రాజు, సునీత, విజయుడు, మరియు రైతులు పాల్గొన్నారు.


## విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి -ఎస్సై



**పాములపాడు జనవరి 29 పల్లె వెలుగు** విద్యార్థులు సైబర్ నేరాలు రోడ్డు నిబంధనలు డ్రగ్స్ తదితర వాటిపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సురేష్ బాబు తెలిపారు బుధవారం మండల కేంద్రమైన పాములపాడు లో గల శారద విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ తదితర వాటికి బానిస కాకుండా ఉత్తమమైన మార్గంలో నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ బాబు సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# యర్రగుంట్ల ఈఓ పనితీరుపై సర్వత్రా చర్చలు.



**శిరివెళ్ల : పల్లె వెలుగు** మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో విధి నిర్వహణలో అవలంబిస్తున్న పనితీరుపై గ్రామ ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్నారు. శిరివెళ్ల మండల కేంద్రం తర్వాత అత్యధిక జనాభా కలిగినటువంటి యర్రగుంట్ల మేజర్ పంచాయతీలో గతంలో పలువురు ఈవోగా విధులు నిర్వహించిన అధికారులు గురించి,మరియు నేడు విధులు నిర్వహిస్తున్న ఈవో వైఖరి గురించి బేరీజు వేసుకొని చర్చించుకుంటూ విమర్శలు సైతం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో నెలకొన్నటువంటి పలు సమస్యల గురించి ఈవో మేడం గారికి చెప్పాలని పంచాయతీ కార్యాలయం వద్దకు వెళితే అక్కడ సకాలంలో అందుబాటులో ఉండరన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూనే సమస్య వినడానికి సైతం విముకత చూపిస్తారని కొన్ని సందరాలేలో మహిళలతో మినహా మిగిలిన వారితో మాట్లాడడానికి సమస్యలు వినడానికి సైతం అసహనం వ్యక్తం చేస్తూ కార్యాలయంలో ఇతరులకు చెప్పండి అని ఆదేశిస్తారని అంటున్నారు. యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో దోమల బెడద అధికంగా ఉన్నదని గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతుంటే కేవలం అతి తక్కువ వార్డులలో మాత్రమే వాకింగ్ నిర్వహించి చేతులు దులిపేసుకున్నారన్న విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. జగనన్న లేఅవుట్లలో గత కొన్ని నెలలుగా నీటి సమస్య బోరు సమస్య ఉన్నప్పటికీ పరిష్కారానికి ఈవో గారు క ృషి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఎర్రగుంట్ల గ్రామ పరిధిలో సుమారు 10 స్మాల్ వాటర్ ట్యాంకులకు పైమూతలు లేవని పై మూతలు లేకపోవడం వల్ల దుమ్ము ధూళితో పాటు పక్షులు రెట్టలు వేస్తూ అపరిశుభ్రతకు నిలయం చేస్తున్నాయని స్మాల్ స్టోరేజ్ బ్యాంకుల ఆశయం నీరు గారి పోతున్నద ని గ్రామ ప్రజలు సూచించారు. మండల వ్యాప్తంగా జరిగే సర్వసభ్య సమావేశానికి గడిచిన 28వ తేదీ హాజరు కావాల్సి ఉండగా గైర్హాజరు అయ్యారని తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రతకు స్వఛతేంద్ర స్వఛ్ దివస్ కార్యక్రమానికి సైతం సరైనటువంటి క ృషి చేయడం లేదని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. త్రాగునీటి సమస్య గురించి గానీ బోరింగుల మరమ్మతుల గురించి గానీ ఈవో గారికి తెలియజేస్తే స్పందించిన సకాలంలో స్పందించిన దాఖలాలు కేవలం అతి తక్కువ అని విమర్శిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజు నిర్వహించే శానిటేషన్ కార్యక్రమాలు ఎక్కడ జరుగుతున్నాయి ఎక్కడ జరగడం లేదు ఎక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి మురికి నీరు నిలిచి ఉంది అన్న క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా ఆఫీస్ కు ఆలస్యంగా రావడం కార్యాలయంలో ఉంటూ తొందరగా డ్యూటీ ముగించుకొని వెళ్లడం జరుగుతున్నదని ఈఓ పనితీరుపై చర్చించుకుంటున్నారు.. బ్లీచింగ్ పౌడర్ లో నాణ్యత లోపించిందని సున్నం అధికంగా ఉండడం వల్ల వీధులలో చల్లినప్పుడు గ్రామ ప్రజల కళ్ళల్లో పడుతూ అస్వస్థతకు గురవుతూ కంటి చూపు మందగించే ప్రమాదం పొంచి ఉన్నదని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్లీచింగ్ పౌడర్ లో కనీసం 50 శాతం కూడా నాణ్యతలేని విధంగా ఉందని పేర్కొంటూనే అది కూడా కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని గ్రామ ప్రజలు అధికంగా చర్చించుకుంటున్నారు. వేసవికాలం సమీపించక ముందే గత నెల రోజుల క్రితం గ్రామములో రెండు రోజులకు ఒకసారి నీరు విడుదల చేసి నీటి ఎద్దడి అంటే ఏమిటో ముందే తెలియజేశారని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో పై గ్రామ ప్రజలు విసుగు చెందుతున్నారు. జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా పంచాయితీ అధికారులు స్పందించి యర్రగుంట్ల ఈవో ను బదిలీ చేసి విధినిర్వహణలో నిక్కచ్చిగా ఉత్సాహంగా పని చేసే అధికారిని నియమించాలని గ్రామస్తులు తెలియజేశారు..

## నేషనల్ హైవే పై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు:

**సిరివెళ్ల పల్లె వెలుగు** మండలం కడప టు కర్నూలు 40 వ జాతీయ రహదారిపై వాహనదారులకు శిరివెళ్ళ సబ్ ఇన్స్పెక్టర్ చిన్న పీరయ్య డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భరేగా మద్యం తాగి వాహనం నడుపుతున్న వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని ఎస్ఐ పీరయ్య వాహరదారులను హెచ్చరించారు. వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ వాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు.



## నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ పోలీస్ దాడులు.



**నందికొట్కూరు జనవరి29 పల్లె వెలుగు** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నాటు సారా తయారుచేసిన విక్రయించిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, నిరంతర దాడులు కొనసాగుతాయని ఎక్సైజ్ ఎస్సై జప్రుల్లా హెచ్చరించారు. బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని కోళ్ల భాపురం గ్రామంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై జప్రుల తమ సిబ్బందితో గ్రామానికి దక్షిణ దిశగా ఉన్న అటవీ ప్రాంతంలో దాడులు జరిపారు. ఈ దాడుల్లో నాటుసార తయారీకి సిద్ధం చేసిన 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సై జప్రుల తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్, కానిస్టేబుల్స్ సుధీర్ కుమార్, శివన్న, మధు ప్రసాద్, రమీజాబీ పాల్గొన్నారు

## మోటార్ వైర్ దొంగతనాల కేసుల్లో వ్యక్తులు అరెస్ట్.



**నందికొట్కూర్ జనవరి 29 పల్లె వెలుగు** మోటారు వైర్ల దొంగతనాలకు సంబంధించిన కేసు దర్యాప్తులో రాబడిన సమాచారం మేరకు ఎస్సై తిరుపాల్ సిబ్బందితో బుధవారం దామ గట్ల క్రాస్ రోడ్ వద్ద ముద్దాయిలను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడం జరిగిందని రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పట్టుబడిన ముద్దాయిల నుండి మూడు మోటార్లను, 100 మీటర్ల సర్వీస్ కాపరు వైర్లను స్వాధీనం చేసుకొని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రిమాండ్ పంపించడం జరిగిందన్నారు. ఈ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేయడంలో, దొంగ సొత్తు స్వాధీనం చేసుకోవడంలో క ృషి చేసిన ఎస్సై ని మరియు సిబ్బందిని ఆత్మకూర్ డిఎస్పి మరియు సీఐ అభినందించారు.

## లక్షల డబ్బులు వేలల గొంతులు సంస్కృతిక కార్యక్రమంను విజయవంతం చేయండి : కోట ప్రభాకర్ మాదిగ



**నందికొట్కూరు జనవరి 29( పల్లె వెలుగు** మిడ్తూరు మండలం మిడ్తూరు గ్రామం లోని బుధవారం మాదిగ కాలనీ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు బి సతీష్ మాదిగ, గోపాల వెంకటరమణ మాదిగల అధ్యక్షతన లక్షల డబ్బులు వేయి గొంతులు సాంస్క ృతిక జయప్రదం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వచ్చిన నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి కోట ప్రభాకర్ మాదిగ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వ్యవస్థాపకులు పద్మ శ్రీ మంద క ృష? మాదిగ నాయకత్వం లో పిబ్రవరి 7 వ తారీఖున హైదరాబాద్ లొ జెరిగే లక్షల దప్పులు వేలల గొంతులు సంస్క ృతిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతి బిడ్డల ప్రయోజనాల కోసం నిర్వహించే ఈ కార్యక్రమమునకు ప్రతి ఇంటి నుండి ఒక డప్పు పట్టుకొని రావాలని,మన పిల్లల భవిషతు కోసం భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో వి బాబు, వి దేవరాజు, వి బొజ్జన్న, వి సామెల్, కె సుధాకర్, వి లాజర్, వి నాగరాజు, వి దావీదు తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు..

**మహానంది జనవరి 29 పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి కనపడడం లేదని ఆయన భార్య ఫిర్యాదు మేరకు అద ృశ్యం కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..11 -11-2024 నుండి ఆటో నడుపుటకు వెళుతున్నాని, అని చెప్పి వెళ్లి కనపడటం లేదని అతని భార్య ఫిర్యాదు చేసిందన్నారు.కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు.ఆచూకీ తెలిసినవారు మహానంది పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు.



## మత్స్యకారులకు మరింత సహాయం చేయాలి నవీన్..



**వెలుగోడు జనవరి 29 పల్లె వెలుగు :** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగ ృహంలో కలిశారు. మత్స్యకారుల అభివ ృద్ధికి ప్రభుత్వం తరుపున మరింత చేయుట అందించాలని. డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ నవీన్ కుమార్ ఎమ్మెల్యేను కోరారు. మత్స్యకారుల అభివ ృద్ధికి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై చర్చించారు మత్స్యకారుల అభివ ృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు

## వినుకొండలో ఎన్టీఆర్ వర్ధంతి సందఠరేగా కళా ప్రదర్శన



**పల్లె వెలుగు ప్రతినిధి జనవరి 29:-** వినుకొండ పట్టణం %=ఙజ% బస్టాండ్ సెంటర్ నందు కీ,శే శ్రీ ఎన్ టి రామారావు గారి వర్ధంతి సందఠరేగా జీవనజ్యోతి స్వఛరేద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాకారుల సాంస్క ృతిక నాటక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు గారు..





## ఏపీ కొత్త డీజీపీగా హరీష్‌కుమార్ గుప్తా



**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 29పల్లె వెలుగు** గుప్తాను డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఎల్లుండి ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ 1992 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హరీష్‌కుమార్‌గుప్తా ప్రస్తుతం విజిలెన్స్ డీజీగా ఉన్న గుప్తా ఈ ఏడాది ఆగస్టు వరకు డీజీపీగా కొనసాగనున్న గుప్తా,సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన హరీష్ కుమార్ గుప్తా.

## మహానందీశ్వర స్వామివారి అన్న ప్రసాద పథకానికి శాశ్వతంగా కూరగాయలు అందిస్తాం



**మహానంది జనవరి 29 పల్లె వెలుగు** మహానందిలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కూరగాయలను ఉచితంగా అందించేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన మేకల జంగారెడ్డి ముందుకు వచ్చినట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ దాత గత రెండు నెలల నుంచి కూరగాయలు పంపుతున్నారని,శాశ్వతంగా కూరగాయలను ఇస్తామని తెలిపారన్నారు.హైదరాబాద్ నుంచి కూరగాయలను మహానంది చేర్చేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన వారణాసి రామ్మోహన్ రావు,బాలగంగాధర బస్సు సర్వీస్ వారు సహకరిస్తున్నట్లు వివరించారు.స్వామి అమ్మవారి దర్శనార్థం వచ్చిన ఆయనకు స్వామి అమ్మవారి చిత్రపటం అందించడంతో పాటు వేదపండితుల ఆశీర్వచనం చేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని,ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తకు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి నివాళులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 29 పల్లె వెలుగు** మండలం లోని అహోబిలం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మర్రిపల్లి నారాయణ అనారోగ్యంతో మ ృతి చెందారు విషయం తెలుసుకున్న యువ నాయకులు భూమా విఖ్యాతి రెడ్డి నారాయణ భౌతికకాయానికి నివాళులర్పించారు నారాయణ మ ృతి టిడిపి పార్టీకి తీరని లోటన్నారు నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భూమా విఖ్యాత రెడ్డి భరోసా ఇచ్చారు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత..

**వెలుగోడు జనవరి 29 పల్లె వెలుగు** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో గల ఎమ్మెల్యే స్వగ ృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అర్హులైన బాధితులకు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రూ.45 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంతో మంది బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా ఆదుకున్నట్లు వెల్లడించారు.

వారితో పాటు డా.జాకీర్ హుస్సేన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499